ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★ ★ Regd: A-394.

# ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

| | పోస్టుద్వారా | స్థానికంగా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 28-00 | రు. 23-00 |
| అర్ధ సంవత్సరానికి | రు. 15-00 | రు. 12-00 |
| మూడు నెలలకు | రు. 8-00 | రు. 6-20 |
| నెలకు | రు. 2-85 | రు. 2-50 |

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్యాజుయల్ 99 అం॥ వరకు కంట్రాక్టు | కాలం అం॥ 15 | 4-00 |
| 100 అం. 12 నెలలు | " | 3-00 |
| కంపెనీలు, బెండరు, కోర్టు నోటీసులు | " | 6-00 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు | " | 4-00 |

సంపుటి: 2 సంచిక: 187 ★ సికిందరాబాద్, 22-4-1962 ఆదివారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

# విద్యుచ్ఛక్తి కొరతకు ద్వితీయ ప్రణాళికలో అలక్ష్యమే కారణం

## పోచంపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

నల్లగొండ, ఏప్రిల్ 21

పోచంపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తిని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యి టి వల ప్రారంభోత్సవం చేశారు.

ఆచార్య వినోబాభావేచే ప్రారంభించబడిన భూదాన ఉద్యమానికి ప్రప్రథమ భూదాన గ్రామం యీ పోచంపాడే.

మూడవ పంచవర్ష ప్రణాళిక క్రింద ప్రతి సంవత్సరం తెలంగాణా ప్రాంతంలో యిరవై అయిదు గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తలపెడుతోందనీ, అన్ని గ్రామాలను ఒకేపారి అభివృద్ధి చేయడమనేది కష్టసాధ్యమనీ, పనులు క్రమేణి జరుగుతాయనీ. ప్రభుత్వం యిస్తున్న విశేషాలను గ్రామాభివృద్ధికి వినియోగించు కుంటూ. ప్రజలు కష్టపడి పని చేయాలని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

భూదాన యజ్ఞమ మొదటి దాత అయిన శ్రీ వి. రామచంద్రారెడ్డి మంత్రిగారికి స్వాగతం యిచ్చారు.

జిల్లా పరిషత్తు చైర్మెన శ్రీ జి.ఎస్. రెడ్డి కూడా మాట్లాడారు.

ఆ తర్వాత జిలార్ గ్రామానికి విద్యుచ్ఛక్తిని ప్రారంభోత్సవం చేసారు.

## విద్యుచ్ఛక్తి రేషన్ రద్దు చేయాలి

వరంగల్ వాణిజ్య మండలి డి

వరంగల్లు, ఏప్రిల్ 21

వరంగల్లు పట్టణంలో విద్యుచ్ఛక్తి 20 శాతం తగ్గించడంవలన యిచ్చట ధాన్యపు మిల్లులు అనేక కష్టాలకు తోసివేతున్నాయనీ, అందుచేత రాష్ట్ర ప్రభుత్వం యీ తగ్గింపు తొలగించవలసిందిగా కోరుతూ వరంగల్లు వాణిజ్య పారిశ్రామిక మండలి సాధారణ సమావేశంలో తీర్మానించడమైంది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డువారికి, మంత్రిగారికి యీ విషయాన్ని గమనించవలసిందని కోరడానికి నిర్ణయించబడింది.

# మద్రాసులో మంత్రి శ్రీ ఎ. సి. ప్రకటన

## నదీజలాల వివాదంపై తీర్పు నివ్వవలసినది గుల్హాటీ సంఘం కాదని వివరణ

మద్రాసు, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడటానికి ద్వితీయప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పట్ల తగినంత శ్రద్ధ చూపకపోవడమే కారణమని రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ అన్నారు.

హైదరాబాద్ నుండి విమానంలో నేడిక్కడికి వచ్చిన శ్రీసుబ్బారెడ్డి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ తృతీయ ప్రణాళికాంతం నాటికి ఆంధ్రప్రదేశ్ "విద్యుచ్ఛక్తి సమృద్ధిగా" లభ్యం కాగలదని అన్నారు.

ప్రస్తుత కొరతనుండి గట్టెక్కడానికి గ్యాస్ టర్బైనులు కొనడానికి కొంత విదేశమారకాన్ని విడుదల చేయాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరుతున్నారని ఆయన అన్నారు.

### నదీజలాల వివాదానికి సంబంధం లేదు

రాష్ట్రంలో, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి నదీజలాల వివాదం అవరోధంగా పరిణమించినదా అనగా "నేనలా అనుకోను" అని అన్నారు. ఈ వివాదం వల్ల ఒకే ఒక పథకం ఆగిపోయినది నీటి కొరత వల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోయిందని ఆయన అన్నారు.

అంతరాష్ట్ర నదీజలాల పంపిణీ వంటి సమస్యపై గుల్హాటీ సంఘం కంటె పెద్ద సంస్థ నిర్ణయం గైకొనాలని తమ అభిప్రాయం అయినట్టుఆయన చెప్పారు గుల్హాటీ సంఘ వాస్తవిక విషయాలను పేకరించవలసినది మాత్రమే నని అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి రోడ్డు ద్వారా చిత్తూరు వెళ్లారు. ఆయన 24 వ తేదీన హైదరాబాద్ వెడతారు.

## మెదడు పైన వయసు ప్రభావం

న్యూయార్క్, ఏప్రిల్ 21

'సైకోవెట్' అనే ఒకయంత్రం మెదడు పైన వయస్సు యొక్క ప్రభావాన్ని కనపెడుతుంది. 160 మంది విమానచోదకుల మెదడులను పరీక్షించడంలో యీయంత్రం దాదాపు విజయవంతంగా ఉపయోగించబడింది.

## ప్రధానితో నేపాల్ రాజు చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 21

నేపాల్ రాజు మహేంద్ర ప్రధాని నెహ్రూతో తమ చర్చలు ఈ రోజు ఉదయం తిరిగి ప్రారంభించారు.

ఇదివారం మూడవ సమావేశం బుధవారం గురువారం రెండు సమావేశాలు జరిగాయి నేటి సమావేశం గంట పాటు సాగినది. మరో వంక ఇండో నేపాల్ సంబంధాలను సమీక్షించడానికి ఉభయదేశాల అధికారులు నేడు మూడు గంటలపేపు చర్చలు జరిపారు, మహేంద్ర నేడు జాతీయ మ్యూజియంను సందర్శించారు.

## కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం రెండు రోజుల సమావేశం నేడిక్కడప్రారంభమైంది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభ నివేదికను చర్చించేందుకుతృతీయసాధారణ ఎన్నికలపై సింహావలోకనం జరిపేందుకు నేడే ఈ కార్యవర్గ సమావేసం, సోమవారంనుండి ప్రారంభం కానున్నపార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటైనవి.

గత జనవరిలో మరణించిన శ్రీ అజయఘోష్ స్థానంలో పార్టీప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవలసిఉన్నది.

కార్యవర్గం నేడు సమావేశం పెంజాబ్ ఆమోదించి వివిధరాష్ట్రశాఖల నివేదికలపై పరిశీలన ప్రారంభించినది.

శ్రీయుతులు యస్. ఎ. డాంగే, భూపేష్‌గుప్త జడ్. ఏ. అహమ్మద్ యమ్. యస్. గోవింద సీనియర్ ఇ. యమ్. యస్. నంబూద్రిపాడ్, వి. కె. గోపాలన్, బి. టి. రణదివ్ పి.సి.జోషి పి.రామమూర్తి మొ టి. సమావేశంలో పాల్గొనవారిలో ముఖ్యులు.

## ఉత్తర అస్సాంలో పెను తుఫాను

జోర్‌హాట్, ఏప్రిల్ 21

అస్సాం ఉత్తర భాగంలో వారం రోజులనుండి ప్రతి దినమూ పెను తుఫానూ వీస్తోంది. ఈ తుఫానుకి అనేక మైన ఇళ్ళు నేలకూలినవి.

మొన్నటి గురువారంనాడు ఒక గంటలో వీచిన భారుణ తుఫానుకు స్టీమరు ఒకటి పెనీ వారల యిళ్ళ కప్పులు, కార్మికుల ఇళ్లు సముద్రపొడున నిమిటి వద్ద వున్న గిడ్డంగులు,కూలిపోయాయి.

## రాష్ట్రపతి పదవికి డాక్టర్ రాధాకృష్ణ మరి ఇద్దరి పోటీ

ఉపసంహరణకు గడువు సమాప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి పదవులకు ఎన్నికకై నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులలో ఎవరూ ఉపసంహరించలేదు

రాష్ట్రపదవికి డాక్టర్ రాధాకృష్ణన్ చౌధరీ హరిరామ్, శ్రీ యమునా ప్రసాద్ త్రిసూలియా. పోటీ చేశారు ఉపసంహరణకు గల గడువు నేటితో ముగిసినది.

ఉపరాష్ట్రపతి పదవికి డాక్టర్ జకీర్ హుస్సేన్‌తో శ్రీ యస్. సి. సమంతీ సిన్హా పోటీ చేస్తున్నారు.

పోలింగ్ మే 7 వ తేదీన జరుగుతుంది.

## అధ్యక్షుడు షోంబేకు కాంగో కేంద్రప్రభుత్వ ఆహ్వానం

లియోపాల్డ్‌విల్లా, ఏప్రిల్ 21

కాంగో కేంద్ర ప్రభుత్వంతో శనివారం నాడు చర్చలు కొనసాగించటానికి రావలసిందని కటాంగా అధ్యక్షుడు శ్రీ మోయిసె షోంబేకు ఆహ్వానించినట్లు కాంగో ఉప ప్రధాని గత రాత్రి చెసిన రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు

మంగళవారం నాడు లియోపాల్డ్‌విల్లా నుండి ఈ క్వేటాలో రాష్ట్రానికి బయల్దేరకముందు కాంగో ప్రధాని అదౌలా కటాంగా అధ్యక్షుడు షోంబే ప్రభుతులే సమావేశం శనివారం జరుగాలని నిశ్చయించారని కాంగో ఉప ప్రధాని తెలియ జేశారు.

# ప్రభుత్వాని కూలదోయాలని కుట్ర పన్నినట్టు సలాన్ పై నేరం

## రహస్య సైనికోద్యమం కుప్పకూలి పోతున్నదని మాజీ సేనాని విచారం

పారిస్, ఏప్రిల్ 21

ప్రభుత్వాధికారానికి వ్యతిరేకంగా కుట్రపన్నాడని మాజీ సేనానిని రహస్య సైనికోద్యమ అగ్ర నాయకుడు అయిన రావుల్ సలాన్ పై మేజస్ట్రేట్ నేడు నేరారోపణ చేశారు.

తానుకలలు కన్న శ్వేతజాతి రహస్య సైనికోద్యమం తనచుట్టు కుప్పకూలి పోతున్నదని మాజీ జనరల్ సలాన్ తనను పరీక్షిస్తున్న అధికారులతో అన్నాడట.

అల్జీరియా ఫ్రాన్స్‌కే భుక్తం కావాలనే ఉద్యమంపట్ల సానుభూతికల నలుగురు న్యాయవాదులను పేర్కొని వారు తన పక్షాన విచారణలో విదిచాలని సలాన్ కోరాడు.

శ్వేతజాతి రహస్య సైనికోద్యమ సంస్థ ప్రధాననాయకుడు రావుల్ సలాన్‌ను బంధించిన పాంట్ జైలువద్ద అదనపు రక్షణదళాలను నేడు నియమించారు.

ఆల్జీర్స్‌లో పట్టుకొని సలాన్‌ను గత రాత్రి ఇళ్ళకడకు తీసుకువచ్చిన సందర్భంలో, రాజకీయ ఖైదీలను రక్షణ బలాలకూ ఘర్షణ సంభవించి కాల్పులకూ దారితీసింది. ఈ సంఘర్షణలో 15మంది రాజకీయ ఖైదీలు, ఆయిదుగురు పోలీసులు గాయపడ్డారు. అర్ధ రాత్రికి పరిస్థితి అదుపులోకి వచ్చింది.

సలాన్ జైలులో ప్రవేశించగానే, ఈ అరెస్టుయిన సైనికులు ఆయనను చుట్టుముట్టారు. మాజీ జనరల్ ఎడ్మండ్ జోహాడ్‌ను బంధించిన ఖైదులోనే సలాన్‌ను కూడా బంధించారు. జోహాడ్ వలెనె సలాన్‌కుకూడా మరణదండన విధించ వచ్చని భావిస్తున్నారు.

రహస్య సైనికోద్యమ కార్యకలాపాలు జరిపిన నేరంపైన, గత సంవత్సరం ప్రెంచ్ జనరల్‌గాఉండి చేసిన దుష్కృత్యాలపైన సలాన్‌ను ఉన్నత సైనికాధికార ట్రిబ్యునల్ లో విచారిస్తారు. జోహాడ్‌నుకూడా ఇదేన్యాయ స్థానంలో విచారించారు.

ఇంతకు పూర్వంకంటె మరింత సమర్థవంతంగా పోరాటం కొనసాగుతుందని శ్వేతజాతి రహస్య సైనిక సంస్థ తెలిసింది.

అల్జీర్స్ మహిళలు చర్చలలో పైంట్ రీటా విగ్రహంముందు కోవ్వొత్తులు వెలిగించారు.

## చక్కెర ధర తగ్గించే ప్రసక్తే లేదట

లోకసభలో ఉపమంత్రి శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

దేశంలో వాడకందార్లకు చక్కెర ధరను తగ్గించే ప్రసక్తే లేదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల ఉపమంత్రి శ్రీ ఎ.యమ్. థామస్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీ యెస్.యమ్. జెనర్జీ ప్రశ్నకు సమాధానం చెబుతూ చక్కెర ధరకూ, చెరుకు ధరకు ఎక్సైజ్ పన్నుకు సంబంధం ఉన్నదనీ ఆ రెండూ తగ్గించనిదే చక్కెరధర తగ్గించటం సాధ్యపడదనీ శ్రీ థామస్ అన్నారు.

## దేశంలో ఏటా 10 వేల హత్యలు

మరణశిక్ష రద్దుచేయాలనే తీర్మానానికి లోక్‌సభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

మరణదండనకు నిషేధించాలనే అనధికార తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుత పరిస్థితులలో అది ప్రమాదభరితం కాగలదని కేంద్ర దేశీయాంగశాఖ స్టేటుమంత్రి శ్రీ వి. యన్. దాతార్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రవేశపెట్టిన తీర్మానం చర్చలో జోక్యంచేసుకొని భారతదేశం ఏటా 10 వేలకు పైగా హత్యలు జరుగుతున్నాయనీ మరణశిక్షనే, రద్దుచేసేపక్షంలో ఆ వేలాల సంఖ్య పెరిగిపోగలదని శ్రీ దాతార్ అన్నారు.

క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ ఇండియా లేనల్ కోడ్ సవరణకుగల అవకాశాలను పరిశీలిస్తు లాకమిషన్‌కు ఈ తీర్మానం పై లోక్‌సభలో జరిగే చర్చసారాంశాన్ని అందజేయటానికి శ్రీ దాతార్ అంగీకరించారు.

సభ్యులలో పెక్కుమంది ఈ తీర్మానాన్ని సమర్పించారు. మంత్రి జోక్యం చేసుకొన్నతరువాత శ్రీ రఘునాథ సింగ్ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

## అర్జెంటీనాలో మరో తిరుగుబాటు

సర్వసేనాని, సైనిక కార్యదర్శులకు పదవీ భ్రష్టత్వం: దేశంలో అయోమయస్థితి

బ్యూనస్‌ఐర్స్, ఏప్రిల్ 21

గత నెలలో అధ్యక్షుడు ఫ్రాండీజిని గద్దెదించి, ఆయన తర్వాత అధ్యక్షుడుగా నియమితుడైన జోస్ మెరియాకు దేశంలో అనుసరించదగిన విధానాల గురించి ఆదేశాలిస్తున్న బిజెంట్‌నా సైనిక వర్గానికి వ్యతిరేకంగా కొందరు సేనానాయకులు నిన్న రాత్రి తిరుగుబాటు చేశారు.

సర్వ-సేనాధిపతి జనరల్ రావులో సైనికమంత్రి జనరల్ మేరినో కారెరా చేత రాజీనామా ఇప్పించడమే ఈ తిరుగుబాటు లక్ష్యం,

అధ్యక్షభవనం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో జనరల్ కారెన్‌ను ఒప్పించి అధ్యక్షుడు ఆయనచేత రాజీనామా లేఖను రాబట్టగలిగారని తెలిపారు. పైజనరళ్ళిద్దరు. ఇప్పుడు నిర్బంధంలో ఉన్నారని ధృవపడని వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఈ తిరుగుబాటుకు ప్రగతి దళం డైరెక్టరు జనరల్ ఎన్రిక్ రాస్ నాయకుడు

జనరల్ రాస్, జనరల్ మిగ్గ స్థానంలో సర్వసేనాధిపతి ఆయ్యారని, రక్షణ మంత్రి ఎర్నెస్టో లామస్ సైనిక కార్యదర్శి పదవిని తీసుకొన్నారని అధ్యక్షుని ప్రతినిధి ఒకరు అన్నారు, అయితే ఈ వార్తలు ధృవపడలేదు

ఇటీవల ఎన్నికలలో గెలిచిన మాజీ అధ్యక్షునిలిమ మామూలు తమ గెలుపు ఫలితాన్ని అనుభవించ కుండా డిక్రీలు జారీ చేయించ డానికి సాయుధ దళాల ప్రతినిధులు అధ్యక్షుడు జోస్ మెరియా గిడోవాలో చర్చలు జరుపుతుండగా మరోవంక ఈ తిరుగు బాటు జరిగినట్టు ధృవపడని వార్తలు వచ్చాయి,

అదే సమయంలో దేశ ఆర్థిక మంత్రి సేనార్ ఫెడరిక్ పిరెడో రాజీనామా నిచ్చినట్టుకూడా అధ్యక్ష భవనం నుంచి ప్రకటన వెలువడింది.

మంత్రి వర్గాన్ని పునర్ వ్యవస్థీకరించనున్నట్టు దేశంలో త్వరలోనే పాధారణ ఎన్నికలు జరపనున్నట్టు కూడా అధికార పత్రికా కార్యదర్శి ప్రకటించారు.

నిన్న రాత్రి అధ్యక్ష భవనంలో విలేకరులతో మాట్లాడుతూ అధ్యక్షుని ప్రతినిధి ఒకరు సాయుధదళాలకు సంబంధించిన ముగ్గురు కార్యదర్శులు తప్పతక్కిన మంత్రివర్గం అంతా రాజీనామా చేసినట్టు చెప్పారు.

అర్జెంటీనాలో ఇప్పుడు పరిస్థితిఅంతా అయోమయంగా ఉన్నది. మాజీ అధ్యక్షుడు పెరాన్ అనుయాయులలో ఎలా వ్యవహరించాలనే విషయంలో సైన్యంలో అభిప్రాయ భేదాలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి.

## మానవాభ్యున్నతే ప్రధాన ధర్మం

### చలనచిత్ర నిర్మాతలకు ఉప రాష్ట్రపతి ఉద్బోధ; 32 ఫిల్ములకు అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

గతసంవత్సరం నిర్మించబడిన ఉత్తమ చిత్రాలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు అవార్డులను పంచిపెట్టారు అవార్డులు పొందిన 32 చిత్రాలలో పిల్లలకు సంభందించిన విద్య, వైజ్ఞానికి సాంఘిక, సమాచార రంగాలకు చెందినవి ఉన్నవి, కొందరు వర్తకులు, నిర్మాతలు, ప్రముఖ కళాకారులకు మెరిట్ సర్టిఫికెట్లు యివ్వబడ్డాయి విజ్ఞాన భవన్ లో జరిగిన ఈ ఉత్సవానికి చలనచిత్రాల కళావీరులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, అధికారులతో సహా అనేకమంది హాజరైనారు.

ప్రజల జీవితాలను తీర్చిదిద్దటంలో చలనచిత్రాలు నిర్వహిస్తున్న పాత్రను గురించి ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రసంగంలో పేర్కొన్నారు.

అందువలన మానవ జాతిలో ఉత్తమ లక్షణాలను పెంపొందించే విధంగా చలన చిత్ర నిర్మాతలు తమ వృత్తిపై శ్రద్ధను పెంచాలని రాధాక్రిష్ణ ఉద్బోధించారు.

పిల్లల చిత్రాలను గురించి ప్రస్తుగిస్తూ, శాస్త్రీయ యుగంలో గడిపి

( మిగతా 5 వ పేజీలో )

హైదరాబాద్ కెమికల్స్ కంపెనీకేసు

## సిబ్బంది వేతనాలపై లేబర్ కమీషనర్ అవార్డు

### ఆరు నెలల సర్వీసు కలవారిని ఖాయ పరచాలని ఆదేశం

హైదరాబాదు, ఏప్రిల్ 21

క్రమసినవేతనం కరువు భత్యం, తాత్కాలిక పనివారి సర్వీసును కన్ఫరం చేయడం చేసిన పనిని బట్టి స్త్రీ. పురుషులకు ఒకే రకమైన వేతనాలివ్వడం మొదలైన సమస్యలపై లేబరు కమీషనర్ శ్రీ బి. వి. రామిరెడ్డి అవార్డు ఇచ్చారు.

ఈ సమస్యలపై హైదరాబాదు కెమికల్స్, ఫార్మస్యూటికల్స్ యాజమాన్యయు కార్మిక సంఘము పరిష్కారానికి రాలేనందున శ్రీ బి. వి. రామిరెడ్డిని మధ్యవర్తిగా నిర్ణయించారు.

1957 మార్చి వ్రయస్ ఇండెక్స్ ప్రకారం హైదరాబాదులో జీవితం గడపడానికి ప్రతి పనివానికి నెలకు రు. 91.11 కనీసవేతనం అవసరమని శ్రీ రామిరెడ్డి తమ అవార్డులో పేర్కొన్నారు ఈ అవసరమైన వేతనాన్ని హైదరాబాద్ కెమికల్ కంపెనీ చెల్లించే పరిస్థితిలో లేనందున మొత్తం పై నెలకు రు. 70 లుగానీలేక రు. 48 లు బేసిక్ వేతనం క్రింద. రు. 27 లు కరువు భత్యం క్రింద ఇవ్వవలన్నారు. హైదరాబాదు ఇండెక్స్ ప్రకారంపై నిర్ణయం చేశారు.

జీవన ప్రయాణ ఇండెక్సుపై వేతనాల చెల్లింపు ఆధారపడాలనీ, ఈ ఇండెక్సులో ఒక్కొక్క పాయంటు పెరిగితే 15 నయాపైసలు అధికంగా ఇవ్వాలనీ శ్రీ రామిరెడ్డి తన అవార్డులో పేర్కొన్నారు.

ఆరునెలల సర్వీసు కలవారినిగానీ, లేక ఆరు నెలల సర్వీసును పూర్తిచేసిన పనివారిని గానీ 50 మందిని కన్ ఫరం చేయాలని కూడా యాజమాన్యాని ఆదేశించారు.

ఈ అవార్డువల్ల ఏతరగతికి చెందిన పురుష ఉద్యోగికయినా రు. 13 లు,స్త్రీకి రు. 16 ల లాభంచేకూరు తుందని ఈ కంపెనీ సిబ్బంది సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసరావు అన్నారు.

ఒకే విధమైన పనిచేసే స్త్రీ. పురుషులకు సమాన వేతనాన్నే ఇవ్వాలని శ్రీ రామిరెడ్డి పేర్కొన్నారు.

ఇతర తరగతులలోని పనివారివేతనం కూడా హెచ్చించమని యాజమాన్య ప్రతినిధుల సంఘానికూడా ఆదేశించారని శ్రీ శ్రీనివాసరావు తెలిపారు. 1961 అక్టోబరు ఒకటిమంచీ ఈ నిర్ణయం అమలుకు వస్తుంది. అప్పటినుంచి కార్మికులకు బకాయిలు లభిస్తాయి.

ఎట్టిజాప్యమూ లేకుండా ఈ అవార్డును అమలు పరచవలసినదని శ్రీ శ్రీనివాస రావు యాజమానానికి విజ్ఞప్తి చేశారు.

## కర్నాఫూలి డామ్ నిర్మాణం అంతర్జాతీయ దౌష్ట్యం

### పాకిస్తాన్‌కు ఇండియా ఆక్షేపణ; ప్రతిచర్య తీసుకోగలమని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

తూర్పు పాకిస్తాన్‌లో కర్నాఫూలిడాము నిర్మాణానికి తమకై తాముగా పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయించటం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకే కాక, ఉభయ దేశాలు కొన్ని సంవత్సరాల క్రితం చెసుకొన్న ప్రత్యేక ఏర్పాట్లకు కూడా విరుద్ధమని భారత ప్రభుత్వ అక్షేపణ అంద జేసింది.

50 వేల నుంచి లక్ష ఇరవై వేల కిలోవాట్ల వరకు విద్యుచ్ఛక్తిని ఉత్పాదన నయగల కర్నాఫూలి ప్రాజెక్టు నిర్మాణానికి గత నెల 31వ తేదీన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రారంభోత్సవం జరిపారు, ఈ డామ్ వల్ల అస్సాంలోని లూసామ్ కొండలు మిజో జిల్లాలలోని భారత భూభాగం ముంపు, తదితర నష్టాలు వాటిల్లగలవు.

ఈ తాజా ఆక్షేపణ ఇంతకుపూర్వం ఈ విషయంపై పాకిస్తాన్‌కు తెలిపిన నిరసనలు కలిగినప్రకటనను కేంద్రఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక్ సభకు నివేదించారు

పాకిస్తాన్ అంతర్జాతీయ నేరాన్ని కొడిగట్టినదని భారతదేశానికి కలిగే నష్టాలన్నిటికి పాకిస్తాన్ దే బాధ్యత అని కడపటి ఆక్షేపణపత్రంలో పేర్కొనటం జరిగింది.

దీనికి తగిన ప్రతిచర్యను తీసుకొనే హక్కు భారతదేశానికిఉన్నదనిఆలేఖలో తెలపటం జరిగింది,

ఈ విషయంపై ప్రభుత్వం యోచిస్తున్న చర్యలను చెల్లడించవలసిందిగా తనమ సభ్యులు కోరబోరనే ఆశాభావాన్ని మంత్రి ఆ ప్రకటనలో ప్రకటించారు

ఒంగోలు, ఏప్రిల్ 21

జీపును నిర్లక్ష్యముగా నడిపి, బెజవాడ రామయ్య (25, అన వ్యక్తి మరణానికి కారకుడన్న నేరంపై గజ్జాడ సూర్యనారాయణకు ఒంగోలు అడిషన్‌లో మునిసిఫ్ మేజిస్ట్రేటు నాలుగు నెలల కఠిన శిక్ష విధించారు. (స్వ. వి.)

నార్టన్ సైకిళ్లు

హాయిని కూర్చే సైకిలు ప్రయాణానికి పయనించండి నార్టన్‌పై.



ASP/HC/177 హింద్ సైకిల్స్ లి., 250 వర్లి, బొంబాయి-18

మైసూరు, ఆంధ్రప్రదేశ్ లకు సేల్స్ ఆర్గనైజర్లు

హిందుస్తాన్ డీలర్స్ లిమిటెడ్

కెంపగౌండరోడ్. బెంగుళూరు-9

## పంచాంగం

ఆదివారం

22-4-1962

శ్రీ శుభకృత్తు సంవత్సర చైత్రబహుళ విదియ ఉదయం 8-25 వరకు విశాఖ ఉదయం 10-36 వరకు వగలు వర్జ్యం 2-48 మొదలు 4-29 వరకు.

వ్యాపారస్తులకు:- మార్కెట్టుబంధు.

రైతులకు: మారణయోగముండుట వల్ల నూతన ప్రారంభములకు మంచిది కాదు. గట్ల తగాయిదాలు రావచ్చు

మంచిచెడ్డలు: బంధు మిత్రులతో సంప్రదింపులకు, లాయర్ల సలహాలు పొందుటకు వ్యాపార వృద్ధికి, అధికారులకు కలుసుకొనుటకు, వ్యాయామ శిక్షణలకు, వివాద కాలక్షేపములకు మంచిది, ఖర్చులు పెరుగును, కలహ సూచనలున్నవి.

ఆంధ్ర భూమి

ఆదివారం 22-4-1962

## అలహాబాద్ ఉదంతం

### పోలీసు నిర్బంధంలో ఉన్న ఖైదీ, పోలీసు దెబ్బలవల్ల మరణించిన ఉదంతాలు మనకు కొత్తకాదు. ప్రతి రాష్ట్రంలోనూ అటువంటివి తరుచు జరుగుతూనే ఉంటాయి

ఎటొచ్చీ మద్రాసు, ఆంధ్ర వంటి దక్షిణ రాష్ట్రాలలోనైతే అది ప్రజల దృష్టికి వచ్చినా ప్రజలు చలించరు. దక్షిణాదిన హింసిక చైతన్యం పూర్తిగా శూన్యంగనక పోలీసుల జులుమును ఎవరూ ప్రశ్నించరు, అరికట్టే ప్రయత్నం చెయ్యరు. ఉత్తర భారతంలో సాంఘిక కోద్రేకాలు కొంచెం ఘాటుగా ఉంటాయి.

కొద్ది రోజుల క్రితమే అలహాబాదులోని నగరపోలీసు స్టేషన్ ఒకదానిలో నిర్బంధంలో ఉన్న ఖైదీ మరణించడం, పోలీసులు కొట్టిన దెబ్బలవల్ల అతడు మరణించాడని పుకారు చెలరేగగా ప్రజలు ఉద్రిక్తులై చౌకీ మీదకు దాడి వెళ్లి దౌర్జన్య దర్యాప్తులకు దిగగా పోలీసులు కాల్పులు జరపడం- వగైరా కార్యక్రమమంతా మళ్లీ యింకొకసారి జరిగింది. ప్రజల చర్య సమర్థనీయం కాదని అందరూ అంగీకరిస్తారు. పోలీసుకాల్పుల అవసరం గురించి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మన దేశంలో రిక్రూటుమెంటు అశాస్త్రీయంగానే ఉన్నది: తదుపరి యిచ్చే శిక్షణా లోప భూయిష్ఠంగా ఉన్నట్లుంది లేకపోతే సిబ్బందీలోకి చేరాక అక్కడి దుష్ట వాతావరణం వల్ల అనివార్యంగా మనుష్యులు మారిపోతున్నారా? నేర పరిశోధనలో ఆధునిక వైజ్ఞానిక పద్ధతులకు బదులు యింకా దండ ప్రయోగ పద్ధతులనే పోలీసు శాఖ అనుసరిస్తున్నారు?

పాలక వర్గం ఒక చెప్పకోషట్టు సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నది నాగరికమైన సమాజ నిర్మాణం మన ధ్యేయంగా పెట్టుకున్నాము. కాని తదనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని మార్చలేకుండా ఉన్నాము. ముఖ్యంగా పోలీసు శాఖలింకా బ్రిటిష్‌హాయాంలో వలెనే ప్రవర్తిస్తున్నది మన సంయుక్త అంతరాత్మలు పూర్తిగా మొద్దువారకమునుపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొనడం అత్యవసరం కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. రాష్ట్ర హోం మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పోలీసు శాఖలను కూలంకషంగా సంస్కరించే చర్యలను రూపొందించడం అభిలషణీయం.

బోతాము.

మొన్నటి ఉదంతం అలహాబాదు వంటి నగరంలో జరిగిందంటే మరీ శోచనీయం అలహాబాదు (లేక ఇల్లాహాబాదు) సాక్షాత్తు పండిత నెహ్రూ స్వస్థలం మోతీలాల్ నెహ్రూ, తేజ బహదూర్ సప్రూ పి పై చి తామణి కైలాసనాథ కట్జూ, మొదలైన మహా మేధావుల వంటి జాతీయ నాయకులంతా అలహాబాదులోనే కీర్తి ప్రతిష్ఠలార్జించుకుని, నగరానికి చారిత్రక ప్రాముఖ్యాన్ని యివ్వగల్గారు అటువంటి చోట 1962 లో యింకా పోలీసు జులుమ్ ఫిర్యాదులు వస్తున్నాయంటే బ్రిటిష్‌వారు తర్పీదు నిచ్చి మనకు అందించిన పోలీసు శాఖలో యీషణ్మాత్రమూ మార్పు రాలేదన్న మాట

ప్రయోగబహుదూరం. మనకెందుకు అనుకుంటే, స్వరాష్ట్రంలో పోలీసు శాఖ వైఖరి తత్తుల్యమైనదేగాని తక్కువదిగాదు. ఇక్కడ యిటీవల వస్తున్న అదనపు ఆందోళనకర పరిణామం కంచెయే చేను మేయడం అనగా పౌరులను కాపాడవలసిన పోలీసు సిబ్బందిలోని వ్యక్తులు కొందరు హత్య కేసులలోనూ దొంగతనం కేసులలోనూ ముద్దాయిలు రావడం.

ఇవన్నీ చూస్తుంటే పోలీసు సిబ్బంది రిక్రూటుమెంటు పద్ధతిలోనే లోపం ఉన్నదా అనే సందేహం కలుగుతున్నది. ఎటువంటి తరహా వ్యక్తులను పోలీసు శాఖలోకి తీసుకుంటున్నారు ఇతర అంశాలు వేటికో ప్రాధాన్యమిస్తున్నారు గాని, వ్యక్తి శీలం, కుటుంబ సంప్రదాయం మొదలైన అతి ముఖ్య విషయాలు పూర్తిగా విస్మరిస్తున్నారు. ఇగ్లడువంటి ఆదునాతన నాగరిక, ప్రజాస్వామ్య దేశాలలో కూడా, పోలీసు సిబ్బందిలోకి తీసుకునే వ్యక్తుల పూర్వ చరిత్రను, కుటుంబ సంప్రదాయాలను పట్టి పెరిగిన వాలూ వరణాన్ని లెక్కలోకి తీసుకుంటారు. ఎంపికలో సవాలక్ష జాగ్రత్తలు పాటిస్తారు.

మన దేశంలో రిక్రూటుమెంటు అశాస్త్రీయంగానే ఉన్నది: తదుపరి యిచ్చే శిక్షణా లోప భూయిష్ఠంగా ఉన్నట్లుంది లేకపోతే సిబ్బందీలోకి చేరాక అక్కడి దుష్ట వాతావరణం వల్ల అనివార్యంగా మనుష్యులు మారిపోతున్నారా? నేర పరిశోధనలో ఆధునిక వైజ్ఞానిక పద్ధతులకు బదులు యింకా దండ ప్రయోగ పద్ధతులనే పోలీసు శాఖ అనుసరిస్తున్నారు?

పాలక వర్గం ఒక చెప్పకోషట్టు సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నది నాగరికమైన సమాజ నిర్మాణం మన ధ్యేయంగా పెట్టుకున్నాము. కాని తదనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని మార్చలేకుండా ఉన్నాము. ముఖ్యంగా పోలీసు శాఖలింకా బ్రిటిష్‌హాయాంలో వలెనే ప్రవర్తిస్తున్నది మన సంయుక్త అంతరాత్మలు పూర్తిగా మొద్దువారకమునుపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొనడం అత్యవసరం కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. రాష్ట్ర హోం మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పోలీసు శాఖలను కూలంకషంగా సంస్కరించే చర్యలను రూపొందించడం అభిలషణీయం.

# రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహం

భారత దేశంలో ప్రకృతి సంపదకు తనరారే రాష్ట్రములలో ఆంధ్రప్రదేశ్ ఒకటి 1.06 052 చ తీరపుమైళ్ళు రాష్ట్రవిస్తీర్ణములోనూ 600 మైళ్ళ వరకు సముద్రతీర ప్రదేశం వ్యాపించింది యావదాంధ్రతంలోనూ అధిక ఖనిజ సంపదలతో తులతూగే రాష్ట్రాలలో ద్వితీయ స్థానాన్ని అలంకరిస్తున్నది. దక్షిణభారత భూగర్భ సంపద నంతటినీ ఆంధ్రప్రదేశ్ తనలో ఇముడ్చుకొన్నది. రాష్ట్రంలో 3 కోట్ల 60 లక్షల జనాభా ఉన్నది అంటే చదరపు మైలుకు 340 మంది నివసిస్తున్నారు.

గత అర్ధ శతాబ్దంలోనూ ఒక్కొక్క దశాబ్దానికి సగటున 10.58 శాతం జనాభా పెరుగుతున్నది. పూర్వపు ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలవలె కూడా ఖనిజ, అటవీ సంపద, కేవలం, నౌకాయానానికి అనుకూలమైన విధంగానూ ఆర్థికంగా స్వయం సమృద్ధి చెంది ఉన్నది

ఆసియాలోకెల్లా పెద్దదైన చక్కెర ఫ్యాక్టరీ ఈ రాష్ట్రంలోనే ఉన్నది, భారత దేశంలో ఎసిటేట్ ప్రాసెస్‌ను వినియోగించే రేయిన్ కేంద్రం ఇదిఒక్కటే దక్షిణ భారత్‌లోకెల్లా పెద్దదైన కాగితం పరిశ్రమ ఇక్కడే ఉన్నది భారత దేశంలోని ఒకే ఒక నౌకా నిర్మాణ కేంద్రం ఈ రాష్ట్రంలోనే నెలకొన్నది. దేశంలో ఉన్న మూడు భారీనూనె శుద్ధి కర్మాగారాలలోనుఒకటి ఈ రాష్ట్రంలోనే ఉన్నది ఫెర్రోయాంగ ఫ్యాక్టరీలలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోనే నెలకొల్పడం జరిగింది. బొగ్గు కొరతకల ప్రాంతపు నడిభాగంలోనే ఇంధనం లభింపజేసే గనులు అనేకం వున్నాయి.

పారిశ్రామికరణకు వలసిన ముఖ్యమైన హంగులన్నీ ఈరాష్ట్రానికి ఉన్నప్పటికీ. పారిశ్రామిక రంగానికి సంబంధించిన వరకూ భారతదేశంలోపూర్తిగా వెనుకబడిన రాష్ట్రాలలో ఇది ఒకటి. రాష్ట్రంలోని 31కోటి జనాభాలోనూ జనాభా లెక్కల ప్రకారం, (1951) లాభదాయకమైన వృత్తులను కోటి. 19 లక్షల జనాభా మాత్రమే చేపట్టారు. 67.3 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.

1959-60 సంవత్సరంలో వచ్చిన రు. 961-15 కోట్ల రాష్ట్ర ఆదాయంలోనూ వ్యవసాయంద్వారా రు 547.86 కోట్లు, లభింప జేశారు. మొత్తం రాష్ట్ర ఆదాయంలో రు. 83 96 కోట్లు లేక 10 శాతం పరిశ్రమలవల్ల లభించింది. అయితే రూ 88-96కోట్ల ఆదాయంలో రు 24.80కోట్లు మాత్రమే పారిశ్రామిక సంస్థలవల్ల లభ్యమయింది. జీవనోపాధిని 13.2 శాతం ప్రజలు మాత్రమే వ్యవసాయేతర ఉత్పత్తిలలో నిమగ్నమైవారు. పారిశ్రామిక రంగంలో వెనుకబడి ఉండడానికి, ఇదే కారణం.

వివిధ చారిత్రాత్మక కారణాలవల్ల పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉండగా పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర మద్రాస్ రాష్ట్రాలలో కనీసం కొన్ని ప్రాంతాల కయినా పరిశ్రమలు వ్యాప్తిచెంది స్వయం శక్తిని సముపార్జించి పెట్టాయి. పారిశ్రామిక అభివృద్ధి క్రమబద్ధపట్ట (1951) ప్రకారం ద్వారా దేశంలోని వనరుల సమగ్రంగా వినియోగింపజేయడం, భారీ చిన్న పరిశ్రమలను వివిధప్రాంతాలలో సరిసమానంగా నెలకొల్పడంవంటి లక్ష్యాలను నెరవేర్చవలసిఉన్నది. సమస్థాయిలో అన్ని ప్రాంతాలలో పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలని, ప్రథమ ప్రణాళికాకాలానికి ప్రణాళికాసంఘం అభిప్రాయపడింది. వ్యవసాయోత్పత్తిపైననే ప్రథమ ప్రణాళిక కేంద్రీకరించబడ్డది, అందువల్ల ఏదో ఫలానాప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధిచెందలేదనేది హామీన అనవసరం అయితే ద్వితీయ ప్రణాళికాకాలంలోమాత్రం యావద్భారతావనిలోనూ పారిశ్రామికాభివృద్ధికి పాటుబడడంజరిగింది. కానీ ఈ కార్యక్రమంమంచి ఆంధ్రప్రదేశ్ మాత్రం పూర్తిగా వదలివేయబడ్డది. తృతీయప్రణాళికను అఖిలభారతానికి కేటాయించిన రు 10 400 కోట్లలోనూ ఆంధ్రప్రదేశ్‌కు 2 శాతం మాత్రమే కేటాయించారు. అంటే రు. 206 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగినదన్న మాట. తృతీయప్రణాళికా కాలంలో కూడా రాష్ట్రపరిశ్రమలకు తగువిధంగా తోడ్పడలేదనేది ఈఅంశాలవల్ల రుజువవుతున్నది. ద్వితీయప్రణాళికలో చేసిన ముక్తలో 22-6 శాతం హెచ్చింపగా ఆంధ్రప్రదేశ్‌లో 5-8 శాతం మాత్రమే వినియోగించారు. తృతీయప్రణాళికలో యావత్ భారతంలోనుపెరిగిన 29శాతం పెచ్చింపతలపెట్టగా, ఈ రాష్ట్రంలో 6 శాతం మే పెచ్చింప సమర్థయించారు. పరిశ్రమలను నెలకొల్పడంలో అసూయతా విధానాన్ని అనుసరించకుండా ఉన్నట్లయితే వాస్తవం నెలకొన్న పాంతీయ అసమానతకు స్థానం లేకుండా ఉండేది ఆంధ్రప్రదేశ్‌ను ఇలా వెనుకకు నెట్టడం జరిగేది కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రోయివేటు పెట్టుబడిదారులు సంకోచిస్తున్నారని చెప్పబడుతూ ఉన్నది. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన ప్రదేశాలకు పెట్టుబడి సమకూరితే పాంతీయ అభిమానంలో ఒక పరిశ్రమ నెలకొల్పుతామను కోవడం కష్టసాధ్యమనుకోవడం ఉంచుకోవాలి పారిశ్రామికాభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులు కొన్ని ప్రాంతాలకు ఆయా రాష్ట్రాలు ఎలా సమకూర్చాలో వివరిస్తారు విద్యుచ్ఛక్తిని తక్కువ రేటులో సరఫరా చేయడం, తక్కువలో భూమి లభ్యం, చేయడం పన్నుల తగ్గింపులు పెట్టుబడిలో రాష్ట్రాల భాగస్వాములుగా చేరడంలో సాంకేతిక ఆర్థిక సర్వేలను నిర్వహించడం, ఫ్యాక్టరీ నెలకొల్పడానికి వలసిన స్థలభూవసతి సమకూర్చడం మొదలైన వాటిని పైచెప్పిన విధానం ద్వారా సమకూర్చడం జరిగింది.

### తక్కువ ధరలో తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా

అధునాతన పారిశ్రామికాభివృద్ధిని తక్కువ ధరలో తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం అత్యంత ప్రధానం ఒక ప్రాంతంలో తలసరి ఉత్పత్తిని అధికం చేయడానికి తద్వారా అధిక జీవన వ్యయ ప్రమాణాల సాధనకూ అంగబలం అత్యంతావశ్యకం భారత దేశంలో సగటున తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం 35 యూనిట్లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం 16 యూనిట్లు పొరుగు

రచన

శ్రీ మాచెర్ల రామారావు

రాష్ట్రాలయిన మైసూరు, మద్రాసులలో సగటున తలసరి విద్యుచ్ఛక్తి వినియోగ సంఖ్య దేశ సగటు సంఖ్యలోనే అధిగమిస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాలలో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం 1000 నుంచి 4 వేల యూనిట్లవరకు ఉంటుంది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 22 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. తృతీయ ప్రణాళికాకాలనాటికి 8 లక్షల కిలోవాట్లవరకు అధిక మవుతుందని భావించడం జరిగింది. దానిలో హైడిల్ ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల కిలోవాట్లు థెర్మల్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా 2. లక్షల కిలోవాట్లు ఉత్పత్తి అవుతుంది,

నదీజలాలవి వారంతో తృతీయ ప్రణాళికలో హైడిల్ ప్రాజెక్టుల నిర్మాణకార్యక్రమాల హయిదా పడివచ్చు తద్వారా విద్యుచ్ఛక్తి కొరత మరింత ఏర్పడుతుంది. నదీజలాల వంపిణీ వివాదాల తద్వారాలోనే ముగుస్తుందని ఆశిద్దాం ప్రస్తుతంవిద్యుచ్ఛక్తిఉత్పత్తి. సరఫరా కార్యక్రమాలను ప్రభుత్వ రంగంలోనే ఉన్నప్పటికీ, ప్రైవేట్ రంగంలో పవర్ స్టేషన్ కు నెలకొల్పడానికి మద్రాస్, గుజరాత్,పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రోత్సాహిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తికొరతసమస్యమట్టుకొనాలి విద్యుచ్ఛక్తి కొరత సమస్యలు ఈ పరిశ్రమలు తీవ్రంగా ఎదుర్కొంటుండగా, రాష్ట్రంలో నూతన పరిశ్రమలను నెలకొల్పడానికి ముందంజ వేయడం కష్టం. ప్రయివేటు రంగంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ప్రోత్సాహించి అభివృద్ధి పరచడం థర్మల్ స్టేషను నెలకొల్పడం మొదలైన విధానాల ద్వారా తగినంత మేర విద్యుచ్ఛక్తిని లభింప జేసుకోవడమే ఈ ఈ సమస్యపరిష్కారానికిమార్గం హైడిల్ విద్యుచ్ఛక్తి పెంచి మారుమూల ప్రదేశాలలో ఈ విధానాలను పాటించవచ్చు పరిశ్రమలకు విద్యుచ్ఛక్తివితక్కువధరకు సరఫరా చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్యుచ్ఛక్తి కొరత పర్యవసి తగినంత సరఫరా కాని సమయంలో ఈ విధానం ఎంత వరకూ అమలు పరచడం జరుగుతుందని ఊహించడం కష్టసాధ్యం. ఈ ప్రకటనవల్ల పారిశ్రామిక దారులకు ఎంత వరకూ లాభం కలుగుతుందో కూడా ఊహించడం కష్టమే

### పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహం అవసరం

విద్యుచ్ఛక్తి విషయమే కాకుండా సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధనకు ప్రోత్సాహకరమైన విధానాలు సమకూడా అవలంభించాలి. ప్రోత్సాహము, పాపావరణముగల ప్రదేశాలలో పెట్టుబడి పెట్టడానికి ముందంజ వేయడం జరుగుతుందని చెప్పారు. పారిశ్రామికంగా వెనుకబడిఉన్న ప్రదేశాలలో పరిశ్రమలను ప్రోత్సాహించే విధానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఆమోదించి అనుసరించాయి అమెరికాలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైన ప్రాథమిక దశలలో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పడంలో గల సమస్యలను పరిశీలన కై "నేషనల్ రిసోర్సెస్ బోర్డును" నియమించింది, వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పే విషయంపై 1937-41 ప్రాంతంలో అమెరికా ప్రభుత్వం వివిధ సంఘాలను నియమించి వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా బొగ్గు గనులు గల ప్రాంతానికి సబ్సిడీలను మంజూరుచేయడం ద్వారాపరిశ్రమలను ప్రోత్సాహించడం జరిగింది.యుసైఎడ్ కింగ్‌డమ్ కూడా ఇదేవిధానాన్ని అనుసరించి ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్ కూడా ఈ విధానాన్ని అనుసరించాయి. వ్యవసాయక పారిశ్రామిక ప్రాంతాలనే విచక్షత లేనివిధానాన్ని అనుసరించడం ద్వారా రాష్ట్రాభివృద్ధి అనుసరించిన నెలకొల్పింది. పరిశ్రమలతో మునిగి ఉన్న పారిస్ ఇతర పట్టణాలవద్ద నూతన సంస్థలను నెలకొల్పడాన్ని ఫ్రెంచి ప్రభుత్వం చట్టరిత్యా నిషేదించింది.

### పన్నుల విధానం మార్చాలి

రాష్ట్రంలో సత్వర పారిశ్రామికాభివృద్ధికై పన్నుల విధానంలో మార్పు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. నూతన మంత్రులు, ఇతర సాధన సంపత్తిపై అమ్మకంపన్నులో ఒక శాతం తగ్గింపు నిస్తూ మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది ఈ తగ్గింపు 10 సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. వచ్చే పది సంవత్సరాలలోను ఉత్పత్తికి కావలసిన ముడి పదార్థాల కొనుగోలుపై నూతన పన్నులను విధించకుండా పంజాబ్ ప్రకటించింది. ప్రారంభ దశలోనైనా పారిశ్రామికోత్పత్తులపై పన్ను విధించడంలో ఇటువంటి ప్రధానాన్నే రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరించాలి.

గత కొన్ని సంవత్సరాల నుంచీ ఆదాయాభివృద్ధికై అన్ని పదార్థాలపైనా విపరీతమైన అక్ట్రాయ్ పన్నునూ ఇతర రకాల పన్నులనూ విధించే అధికారాన్ని పురపాలక సంఘాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక పరిణామాలను కూడా దృష్టి విడకుండా ఈ పన్నుల భారాన్ని అధికం చేస్తున్నారు. అన్ని రకాల వస్తువులపైన అక్ట్రాయ్ పన్నులు విధించాలనే హైదరాబాద్ కార్పొరేషన్ సూచన అమలులోకి వచ్చి రాష్ట్రవ్యాప్తంగా దానినిఅనుసరిస్తే పరిశ్రమల కొరత పూర్తిగా నెలకొంటుంది.

ప్రస్తుత కాలానుగుణ్యంగా అక్ట్రాయ్ పన్ను విధించరాదు. అందువల్ల తక్షణమే దానిని రద్దుచేసి, ఆదాయాభివృద్ధికి నూతన మార్గాలను అన్వేషించాలి

### పరిశ్రమలకు నీటి అవశ్యకత

మధ్య ప్రదేశ్‌లో వాటికే. పరిశ్రమలకు వలసిన నీటిని మునిసిపల్ వాటర్ వర్క్స్ నుంచి ఆయా మునిసిపాలిటీలు సరఫరా చేయాలి. భూపాగుకై వినియోగించే నీటి వనర్లలో మిగులును కూడా సరసమైన ధరలపై పరిశ్రమలకు మళ్ళించాలి. గుజరాత్‌లో వలె నదులు నుంచి నీటిని సరఫరా చేసుకొనే పారిశ్రామిక సంస్థలపై పన్ను విధించరాదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇతరత్రసామాన్యమైన ఉత్పత్తులు అధికమవుతున్నాయి, ముడిపదార్థాలకొరతను ఈ పరిశ్రమలు తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. కనీసం ఒక షిఫ్టుకు కావలసినంత ముడి పదార్థాన్ని అయినా ఈ పరిశ్రమలకు సరఫరా అయ్యేట్టు ప్రభుత్వం శ్రద్ధచూపాలి.

### ఫ్యాక్టరీలకు భూవసతి

తగ్గింపుధరలకు తమవరకు భూమిని పరిశ్రమలకు కేటాయింపులో మధ్య ప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాల అనుసరించే విధానానికి ప్రాముఖ్యమివ్వాలి. ఆ రాష్ట్రాలవలెనే ఆంధ్రప్రదేశ్ కూడా ఆచరించాలి. భూ స్వాధీన కార్యక్రమాన్ని సూక్ష్మంచేయడంద్వారానూ లేక వీలయితే ఈ కార్యక్రమాన్ని పరిశ్రమలశాఖకు అప్పగించడం ద్వారానూశీఘ్రగతిని సఫలతజరిగేటందుకు తోడ్పడాలి. రాష్ట్రంలో నెలకొల్పదలచిన మూడు పారిశ్రామిక ప్రాంతాలకు తగిన భూమి సేకరించే కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలి. రాష్ట్రంలో పారిశ్రామిక పేటలను నెలకొల్పడంపై పెక్కు ఆంక్షలను విధిస్తూ, దీనివల్ల సత్ఫలితాలే కలుగుతున్నాయని ప్రభుత్వం భావిస్తున్నది ఈ కార్యక్రమానికి సంబంధించిన శాఖలకే ఆ పని అప్పగించడంద్వారా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చు. రాజధాని నగరంలో శాశ్వతంగా పారిశ్రామిక మ్యూజియంను ప్రభుత్వం నెలకొల్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో అయ్యే ఉత్పత్తులను మ్యూజియంలో ప్రదర్శించడానికి వీలు కలుగుతుంది. పరిశ్రమలు, పన్నులు, వాణిజ్య, కార్మిక విషయాల సాహిత్యంతో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు కేయాలి. స్వదేశంలోనూ అభివృద్ధి చెందిన దేశాలలోనూ పాటించే పారిశ్రామిక పురోగతిపై దృష్టిని ప్రదర్శించే సమాచారం కేంద్రంగా కూడా ఇది ఉపయోగ పడతాయి.

పారిశ్రామికులు ఎదుర్కొనే వివిధ సమస్యలపై ప్రభుత్వానికి సూచనలు చేయడానికై అధికారులు, పారిశ్రామికులు గల ఒక సలహా సంఘాన్ని రాష్ట్రంలో ఇక ఎట్టి తోడ్పాటు లేకుండా నెలకొల్పాలి. పరిశ్రమలు, వ్యవసాయం అడవులు పబ్లిక్ వర్క్స్ శాఖల మధ్య సామ్యాన్ని హితత్వం నెలకొనాలి తద్వారా అటవీ సంపదను పూర్తిగా వినియోగించుకొనడానికి వీలు కలుగుతుంది పన్నుల విధానాన్ని పారిశ్రామికాభివృద్ధికి అనుకూలమైనదిగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ కూడా ఇదే విధానాన్ని అనుసరించాలి.

పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహం అవసరం

సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధనకు ప్రోత్సాహకరమైన విధానాలు సమకూడా అవలంభించాలి. ప్రోత్సాహము, పాపావరణముగల ప్రదేశాలలో పెట్టుబడి పెట్టడానికి ముందంజ వేయడం జరుగుతుందని చెప్పారు. పారిశ్రామికంగా వెనుకబడిఉన్న ప్రదేశాలలో పరిశ్రమలను ప్రోత్సాహించే విధానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఆమోదించి అనుసరించాయి అమెరికాలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైన ప్రాథమిక దశలలో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పడంలో గల సమస్యలను పరిశీలన కై "నేషనల్ రిసోర్సెస్ బోర్డును" నియమించింది, వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పే విషయంపై 1937-41 ప్రాంతంలో అమెరికా ప్రభుత్వం వివిధ సంఘాలను నియమించి వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా బొగ్గు గనులు గల ప్రాంతానికి సబ్సిడీలను మంజూరుచేయడం ద్వారాపరిశ్రమలనుప్రోత్సాహించడం జరిగింది.యుసైఎడ్ కింగ్‌డమ్ కూడా ఇదేవిధానాన్ని అనుసరించి ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్ కూడా ఈ విధానాన్ని అనుసరించాయి. వ్యవసాయక పారిశ్రామిక ప్రాంతాలనే విచక్షత లేనివిధానాన్ని అనుసరించడం ద్వారా రాష్ట్రాభివృద్ధి అనుసరించిన నెలకొల్పింది. పరిశ్రమలతో మునిగి ఉన్న పారిస్ ఇతర పట్టణాలవద్ద నూతన సంస్థలను నెలకొల్పడాన్ని ఫ్రెంచి ప్రభుత్వం చట్టరిత్యా నిషేదించింది.

### పన్నుల విధానం మార్చాలి

రాష్ట్రంలో సత్వర పారిశ్రామికాభివృద్ధికై పన్నుల విధానంలో మార్పు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. నూతన మంత్రులు, ఇతర సాధన సంపత్తిపై అమ్మకంపన్నులో ఒక శాతం తగ్గింపు నిస్తూ మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది ఈ తగ్గింపు 10 సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. వచ్చే పది సంవత్సరాలలోను ఉత్పత్తికి కావలసిన ముడి పదార్థాల కొనుగోలుపై నూతన పన్నులను విధించకుండా పంజాబ్ ప్రకటించింది. ప్రారంభ దశలోనైనా పారిశ్రామికోత్పత్తులపై పన్ను విధించడంలో ఇటువంటి ప్రధానాన్నే రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరించాలి.

గత కొన్ని సంవత్సరాల నుంచీ ఆదాయాభివృద్ధికై అన్ని పదార్థాలపైనా విపరీతమైన అక్ట్రాయ్ పన్నునూ ఇతర రకాల పన్నులనూ విధించే అధికారాన్ని పురపాలక సంఘాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక పరిణామాలను కూడా దృష్టి విడకుండా ఈ పన్నుల భారాన్ని అధికం చేస్తున్నారు. అన్ని రకాల వస్తువులపైన అక్ట్రాయ్ పన్నులు విధించాలనే హైదరాబాద్ కార్పొరేషన్ సూచన అమలులోకి వచ్చి రాష్ట్రవ్యాప్తంగా దానినిఅనుసరిస్తే పరిశ్రమల కొరత పూర్తిగా నెలకొంటుంది.

ప్రస్తుత కాలానుగుణ్యంగా అక్ట్రాయ్ పన్ను విధించరాదు. అందువల్ల తక్షణమే దానిని రద్దుచేసి, ఆదాయాభివృద్ధికి నూతన మార్గాలను అన్వేషించాలి

### పరిశ్రమలకు నీటి అవశ్యకత

మధ్య ప్రదేశ్‌లో వాటికే. పరిశ్రమలకు వలసిన నీటిని మునిసిపల్ వాటర్ వర్క్స్ నుంచి ఆయా మునిసిపాలిటీలు సరఫరా చేయాలి. భూపాగుకై వినియోగించే నీటి వనర్లలో మిగులును కూడా సరసమైన ధరలపై పరిశ్రమలకు మళ్ళించాలి. గుజరాత్‌లో వలె నదులు నుంచి నీటిని సరఫరా చేసుకొనే పారిశ్రామిక సంస్థలపై పన్ను విధించరాదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇతరత్రసామాన్యమైన ఉత్పత్తులు అధికమవుతున్నాయి, ముడిపదార్థాలకొరతను ఈ పరిశ్రమలు తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. కనీసం ఒక షిఫ్టుకు కావలసినంత ముడి పదార్థాన్ని అయినా ఈ పరిశ్రమలకు సరఫరా అయ్యేట్టు ప్రభుత్వం శ్రద్ధచూపాలి.

### ఫ్యాక్టరీలకు భూవసతి

తగ్గింపుధరలకు తమవరకు భూమిని పరిశ్రమలకు కేటాయింపులో మధ్య ప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాల అనుసరించే విధానానికి ప్రాముఖ్యమివ్వాలి. ఆ రాష్ట్రాలవలెనే ఆంధ్రప్రదేశ్ కూడా ఆచరించాలి. భూ స్వాధీన కార్యక్రమాన్ని సూక్ష్మంచేయడంద్వారానూ లేక వీలయితే ఈ కార్యక్రమాన్ని పరిశ్రమలశాఖకు అప్పగించడం ద్వారానూశీఘ్రగతిని సఫలతజరిగేటందుకు తోడ్పడాలి. రాష్ట్రంలో నెలకొల్పదలచిన మూడు పారిశ్రామిక ప్రాంతాలకు తగిన భూమి సేకరించే కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలి. రాష్ట్రంలో పారిశ్రామిక పేటలను నెలకొల్పడంపై పెక్కు ఆంక్షలను విధిస్తూ, దీనివల్ల సత్ఫలితాలే కలుగుతున్నాయని ప్రభుత్వం భావిస్తున్నది ఈ కార్యక్రమానికి సంబంధించిన శాఖలకే ఆ పని అప్పగించడంద్వారా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చు. రాజధాని నగరంలో శాశ్వతంగా పారిశ్రామిక మ్యూజియంను ప్రభుత్వం న

# ఆంధ్రభూమి

22-4-1962 ఆదివారం


# వివిధ వ్యాసావళి

## మిత్రధర్మం

రచన: ఎన్. సి. హెచ్ రాఘవాచార్యులు

రంగబాబు తండ్రిచిన్నకొట్లో గుమాస్తా ఉద్యోగంతో జీవితం మొదలుపెట్టి ఒక పెద్ద కార్ఖానాకు మేనేజరుగా చేసి కీర్తి గడించాడు. తండ్రి సంపాదించిన ధనంతో రంగబాబు బంగారుపుటుయ్యాలలో వూగుతున్నాడు ఆస్తి ఉండటం వల్ల సంపాదించే అవసరమేలేదు రంగబాబు తండ్రి పూజా, నిష్ట, నియమాలతో బ్రతికాడు. తోటివాళ్లు ఎవరైనా కష్టసమయంలో సహాయంచేసే కాలం- కాని రంగబాబు తండ్రిపోయిన రోజు నెలలకే మోటారు కొన్నాడు మనుష్యులతో మనుష్యులతో పరిచయం పెంచుకున్నాడు.

రంగబాబుకి ఈ సమయంలో కొడుకు పుట్టాడు పూర్తిగా తల్లిపోలిక చూడ వచ్చినవాళ్ళు అంతా అందమైన పిల్లవాడని రిమార్కు ప్యాసుతీసి వెడుతున్నారు. "గొప్పింటి పిల్లాడు ఎల్లా వుండాలో అల్లాగే ఉన్నాడని" రంగబాబు దగ్గర అయిదురూపాయిలు బహుమతి పుచ్చుకున్నాడు ముసలివౌకరు పుట్టినప్పుడు ఇయ్య పదకొండో రోజున పేరు "అని నామకరణం కూడా అయింది. రంగబాబుకి భార్యాకమలకి ఇంటి ఖర్చు విషయాల్లో ఎప్పుడూ చెల్లుబాటులు జరుగుతూ వుండేవి. కాని ఎప్పుడూ కమలే ఓడిపోతూ వుండేది. అయితే ఈ సారి కొడుకు విషయంలో ఏ ఖర్చు ఎల్లా చెయ్యాలో చెప్పి చెప్పుంచి భర్తచేత కమలే పైచెయ్యి అనిపించుకుంది.

"వేణు" పెరిగి పెద్దవాడఅయ్యాడు. కొడుకు విషయంలో చెమదియ్యకుండా ఖర్చు చేసే అలవాటు రంగబాబుకు పూర్తిగా వచ్చింది. కొడుక్కి చదువు చెప్పటానికి ఇంటి దగ్గర ఒక బి. ఎ. ముసలి మాస్టర్ని ఏర్పరిచారు. కాని ఆయన చెప్పేపద్ధతివల్లనో మరెందువల్లనో ముసలి మేష్టరంటే వేణుకి అపరిమిత భయం. మాస్టర్ని చూడగానే వేణుకి జ్వరం వస్తోంది. రోజూభర్తతో చెప్పి మాస్టర్ని వెంటనే తీయించేసింది కమల. అయితే తల్లిదండ్రులు వచ్చిన మాస్టర్ని ఏరుకునే బాధ్యత కొడుకుమీదే పెట్టారు.

సరిగా ఆవేసమయానికి మాస్టరీ ఉద్యోగంకోసం ఒక వ్యక్తి రావటం సంభవించింది. అతని చిరిగిపోయిన బట్టలు-కళ-శాంతులులేని ముఖం తెగిపోయిన చెప్పులు చూస్తే అతులేని దరిద్రం అనుభవిస్తున్నట్లు అట్టే తెలిసిపోతుంది అతన్ని చూడగానే గేటు దగ్గర నౌకరు అపాడు.— "ఏంకావాలి" అని ప్రశ్నించాడు నౌకరు. "జమీందారు రంగబాబుగార్ని కలుసుకోవాలి. "దొరగారు నిద్రపోతున్నారు ఇప్పుడు వీల్లేదు"అని నౌకరు కసిరాడు ఏంరెయ్యటానికి తోచక అక్కడే తిరుగుతున్నాడు వెళ్ళవయ్యా ఇప్పుడు కాదని చెప్పటంలేదు" అని ఇంకోసారి కసిరాడు నౌకరు అక్కడే కాంపౌండులో ఆడుకుంటున్న వేణు చూచాడు. వెంటనే పరుగెత్తి అవ్యక్తిని లోపలికి తీసుకెళ్లాడు చెయ్యట్టుకుని. నౌకరు ఏమీ అనలేక చూస్తు ఉండిపోయాడు.

తప్పదే జమీందారు మధ్యాహ్నం నిద్రనుంచి లేచి కాఫీ త్రాగి, చుట్ట కాలుస్తూ వరండాలో సోఫాలోకూర్చున్నాడు ఆలోచిస్తున్నారు. వేణు ఆ కొత్త వ్యక్తితో తండ్రిదగ్గరకు వెళ్లాడు జమీందారు ఒకసారి క్రింద నుంచి పైదాకా చూచారు

"ఎవరు నువ్వు?" జమీందారుప్రశ్న

"అబ్బాయిగార్కి చదువుచెప్పటానికి మాస్టెరు కావాలని తెలిసి—"

"నీ పేరు?"

"మల్యారావండి"

"ఏం చదువుకున్నావు?"

"స్కూలు ఫైనలు ప్యాసయ్యానండి"

"అరె! ఇంతేనా?" అన్నాడు ప్రతివిషయం వేణుకు చెప్పాలనుకునే ఆడుకోటానికి సుబ్బారావు దొరికాడు. ఇంట్లో ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నప్పటికి వాళ్లు చిన్నవాళ్ళు. ఆటంపల్ల వాళ్ళలో ఆడటం కుదరదు. తను జమీందారుకొడుకు అవటంవల్ల నౌకర్ల పిల్లలతో ఆడటం తండ్రి సహించడు. ఎల్లాగైతేనేం భోజనం నిద్రసమయాల్లో తప్ప తక్కిన అన్ని వేళల్లో మాస్టారుదగ్గరే కాలక్షేపం చేస్తున్నాడు వేణు.

తండ్రి చనిపోయాక తల్లి వంటలు చేసి సుబ్బారావుని స్కూలు పైనలు వరకూ చదివించింది. తల్లిపడేకష్టాలు చూస్తూ, బయట ప్రపంచంతో సంబంధం కూడా లేకుండా చిరిగిపోయిన పుస్తకాలలో మునిగి తేల్తూ చదువుకున్నాడు సుబ్బారావు. ఆ పరిస్థితులలో పెరిగినవాడికి స్నేహితులు లేరనే చెప్పాలి. అటువంటి వాని హృదయంలో వేణు మొదటిసారి పీఠంవేసి కూర్చున్నాడు. అన్ని విషయాల్లోను మానవుల్లో అడుగుపడిపోయిన సుబ్బారావు హృదయంలో ఎంతకరుణ ఎంత స్నేహభావంవుందో పూహించటం ఎవరిచేత కాలేదు. వేణుతో ఆడుకోటం చదువు చెప్పటం - చదువుచెప్పటం - ఒంట్లో బాగా లేనప్పుడు సేవచెయ్యటం మొదలైన వాటి వల్ల సుబ్బారావు ఒకవిషయం పూర్తిగా గ్రహించాడు మానవుడు తన వున్నతి కోసం పాటుబడటమే కాకుండా తోటి మానవుడికి సేవచెయ్యటం కూడా ముఖ్యమైన కర్తవ్యమని వేణుకు మాస్టరుకు వున్న అన్ని సంబంధం మామూలుగా గాక వేరేవిధంగా వుందని ఆ యింట్లో అందరికి అనతికాలంలోనే తెలిసిపోయింది. కాని ఈస్నేహం విడగొట్టటానికి అక్కడ ఎవరికి తగిన శక్తి సామర్థ్యాలు లేవు.

ఇప్పుడు వేణుకి 11 ఏళ్ళు. సుబ్బారావు మాస్టరు ప్రయివేటుగా చదివి బి, ఎ. కు వెడుతున్నాడు. అప్పుడప్పుడు వేణుని తనతోకూడా ఏపార్కుకో తీసుకువెళ్ళి అనేక విషయాలు బోధిస్తుండేవాడే. స్కాటు విక్టర్ హ్యూగో మొదలైన మహాకవుల రచించిన కథలు మాతృభాషలో బోధించేవాడు, ఒక్కొక్కప్పుడు జ్యూలియస్ సీజరు నాటకంలో అంతోని యోని గురించి చెప్పుతూ తనని తానే మరచిపోయేవాడు, వేణులో మానశిక వికాశం తీసుకురావటంకోసం తనశక్తి అంతా ధారపోసేవాడు, తను చదివే పక్కనున్న ముసలి ఓబయ్య. కాని సుబ్బారావు ఏమీ మాట్లాడలేదు. ఆత్రయించటానికి వచ్చిన వాళ్ళను ఏడిపించటం ఓబయ్యకి ఒక సరదా.

"బి. ఏ. ఎమ్. ఏ" ప్యాసయినవాళ్లే చెప్పలేక పోయారు. నువ్వేం చెపుతావయ్యా? నీ వాలకం చూస్తుంటేనే తెలుస్తోంది! అన్నాడు వేళాకోళంగా నౌకరు. కాని సుబ్బారావు అదృష్టం బాగుంది. తక్కువ జీతంతోనే పోతుంది అనే ఉద్దేశ్యంతో జమీందారుగారు ఉద్యోగం ఇచ్చారు వుండటానికి ఒక గది. తినటానికిబోజనం ఏర్పాటుచేసి నెలకు 10 రూ జీతంతో.

కొద్ది రోజుల్లోనే వేణు—సుబ్బారావు ఒకర్ని విడిచి ఒకరు వుండలేనంత స్నేహం అయింది. వేణుకిఇప్పుడు ఆనందంలో తనశక్తి అధికారం, సంతోషం రెట్టింపు అవుతుండేవి.

వేణు సాయంకాలం స్కూలునుంచి రాగానే పుస్తకాలు ఓమూల గిరాటేసి మేష్టారు దగ్గరకు వరుగెత్తేవాడు ఏవిధంగానైనా ఆపుదామని అనేక సార్లు ప్రయత్నంచేసి తల్లి విఫలమైంది ఈ రకమైన ప్రవర్తన ఆమె కేమి నచ్చలేదు. ఒకనాడు సుబ్బారావుని పిచిలి పరదా వెనకాల నుంచిచాలా చీవాట్లు వేసింది.

"ఉదయం సాయంకాలం రెండు గంటలు చదువు చెప్పటానికే నిన్ను నియమించారు, కాని రోజంతా అబ్బాయిని విడిచి వుండటం లేదు నువ్వు ఇది వరకెప్పుడు నన్ను విడిచివుండే వాడు కాదు కాని ఈ మధ్య పిలిచినా దగ్గరకు రావటం లేదు. వేణుకి నీకు ఎంతవరకు సంబంధమో అంతవరకే వుండు ఈ విధంగా గనక ఇకముందు వుంటే వుద్యోగానికే నీళ్లు వదులుకోవలసివిస్తుందని. గట్టిగా బెదిరించింది జమీందారు రంగబాబు భార్య కమల.

ఒకసారి నౌకరు ఓబయ్య జమీందారుతో తనని గురించే చాలా చెప్పాడు. వేణు బాబుని వశం చేసుకొని, మెల్లిగా ఆధికారం కూడా చెలాయించి ఇంట్లో వుండేవన్ని బయటికి జారవేయటానికి సుబ్బారావు మాస్టరు చూస్తున్నాడని చాంతో జమీందారు పుగ్రుడై మాస్టర్ని చెడామడా తిట్టాడు. గొప్ప వాళ్ల ఇళ్లల్లో పిల్లల పాలకోసం ఆవుని ఎల్లా పెట్టుకుంటారో ఆ పిల్లల చదువుకోసం ఒక మాస్టర్ని అల్లాగే పెట్టుకుంటారని అప్పుడే గ్రహించాడు. వేణుతో ఒక స్నేహితుని మాదిరిగా కలిసి మెలిసి వుండటం ఇంట్లో నౌకరు మొదలు జమీందారువరకూ ఎవరికి ఇష్టంలేదు. ఇకమీదట చదువు చెప్పే సంబంధం తప్ప వేరే ఇతర సంబంధం వుండదని ఆమెకు హామి ఇచ్చాడు.

ఆ సాయంత్రం మామూలుగా వచ్చి పాఠంచెప్పి వెళ్ళిపోయాడు. వేణుతో ఎక్కువ ఏమి మాట్లాడలేదు. వేణుని ఆ రోజు పార్కుకు కూడా తీసుకువెళ్ల లేదు. చదువు పోప్పాక తిన్నగా గదికి వెళ్లి పడుకున్నాడు. మర్నాడు ఉదయమే లేచి వేణు మాస్టారు గదికి వెళ్లాడు. కాని అక్కడ మాస్టారు లేరు. మొహం వెళ్లాడేసుకుని ఇల్లు వాకిని తోట అంతా వెతికాడు కాని ఎక్కడా కనబడలేదు. గేటు దగ్గరజవాన్ని అడిగాడు మాస్టారులేరని ఎక్కడికో వెళ్లారని నౌకరు సమాధానం చెప్పాడు. ఆ రోజంతా ముఖంలో కళా కాంతులు లేకుండా తిరిగాడు. వేణు స్కూలుకు కూడా వెళ్లలేదు. తిండి తినలేదు. రాత్రి భోజనం ముందు తల్లి అడిగింది. "అల్లా వున్నావేం" అని కాని ఏం సమాధానం చెప్పలేదు.

"ఏం బాబు ఒంట్లో బాగా లేదా?" వేణు మాట్లాడలేదు. తల్లి ఒళ్లోకి తీసుకుని తల నిమురుతూ బుజ్జగిస్తూ అడిగింది. వేణు ఇక వుండబట్టలేక పోయారు.

"మాస్టారు' అంటూ ఏడుపు మొదలెట్టాడు. "చెప్పు నాయనా చెప్పు మాస్టారు ఏమన్నారు."

రాగం ఇంకా హెచ్చించాడు తను చీవాట్లు వేసినందుకు మాస్టరు ఈ విధంగా పిల్లవాని మీద కసి తీర్చుకున్నాడని అనుకుంది తల్లి. కాని ఇదేమి వేణుకి అర్థం కాలేదు.

ఈ మధ్య జమీందారు రంగబాబు

(మిగతా 4వ పేజీలో)

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యక్రమం క్రింద భారతీయ నర్సులకు న్యూజిలాండ్‌లో ఉన్నత శిక్షణ నిస్తున్నారు. అటువంటి శిక్షణ పొందుతున్న వారిలో పై నలుగురు (ఎడమనుంచి కుడికి) శ్రీమతి లక్ష్మీకాంత రామకృష్ణ (హైదరాబాదు), మిస్ మేరీ జయలక్ష్మి (మద్రాసు). మిస్ తంకమ్మ జార్జి (ఢిల్లీ), మిస్ కుశల్‌వతి లాల్ (పంజాబ్).

## భరత భూమిని ధన్యం చేసిన వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి

రచన: శ్రీమతి అవ్వారు సుభద్రమ్మ

కాలం నీటి ప్రవాహంలా వరవడులతో నురగలు గ్రుక్కుతూ పొంగి ప్రవహిస్తూ ఉంటుంది అటువంటి ప్రవాహంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు, తీర్థస్థానాలు దాటుతూ ప్రవహిస్తూ ఉంటుంది. ఏ కొండల నట్టడుగునో పుట్టి సెలయేరుగా ప్రవహిస్తూ చివరకు పెద్ద నదులుగా తయారయి అనేకములైన చిలికలతో సముద్రములో కలిసిపోతూ ఉంటుంది. అదేవిధంగా కాలంకూడాను ప్రపంచంలో ఎందరెందరో కోటాను కోట్లు పుట్టి మరణిస్తూ ఉంటారు, అందులో ఏకొందరో ప్రపంచానికి శాశ్వతంగా ఉండిపోయే ఘనకార్యాలు చేసిపోతారు. ఇటువంటి మహత్తరమైన కార్యాన్ని సాధించే అందుకు మానవాతీతమైన కృషి వాళ్ళకు సహజంగా అబ్బుతుంది. అటువంటి మహావ్యక్తులలోని విచ్ఛిన్న ప్రవృత్తులకు సంఘటిత పరచి వ్యక్తిత్వములో సమన్వయం కలిగించడం మానవాతీతమైనవిషయము సువిశాలమైన ప్రపంచంలో స్వార్థ చింతలు మరచిపోయి, స్వలాభాలు విశ్వరించి, సంఘసేవలో నిమగ్నులై జీవితాలను చరితార్థం చేసుకున్న మహాపురుషులు కోటికి ఒకరు.

అటువంటి వారిలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి పేరు గాంచినది, 1857 వ సంవత్సరంలో ప్రథమ స్వాతంత్ర్య సమర రంగంలో వీరాంగనగా నిలిచి హృదయాన్ని ఆంగ్లేయుల తుపాకి గుండ్లకు అప్పగించి ధైర్యముతో నిలబడి స్వాతంత్ర్యము మానవుని జన్మహక్కు అని వెనోళ్ళచాటి. ఉత్తమ ఆదర్శ వరుసలాగా నిలబడ గలిగిన ప్రప్రథమ వీరాంగన, ఈమె సామాన్య కుటుంబంలో జన్మించి మొగ్గవిడిచిన యవ్వనారంభంలో అమృతాన్ని పూర్తిగా ఆస్వాదించకుండ, రాజ్యాధికారాన్ని చేబట్టి ఆంగ్లేయుల నిరంకుశత్వాన్ని, అధికార తృష్ణను అణగత్రొక్కడానికి— స్వరాజ్యాన్ని సంపాదించడానికి ఆహోరాత్రులు అష్టకష్టాలు పాలైన ఆదర్శవరుసలాగా.

పూనాలో పీష్వాల యొక్క పరిపాలనలో ఒక సామాన్య సేనా నాయకుడుగా బలవంత్‌తాంబె ఉద్యోగము చేయుచున్నాడు ఈ తని యొక్క ఏకైక పుత్రిక "మన్నూబాయి" ఈమెయె ఝాన్సీ లక్ష్మీబాయి అని వివాహము అయినపిదప నామకరణము చేసిరి. మన్నూబాయి 16 వ తేది, నవంబరు, నెల 1835 వ సంవత్సరంలో జన్మించినది. నాలుగు సంవత్సరాల ప్రాయము నందే ఆమెతల్లి భాగీరథిబాయి స్వర్గస్తురాలయినది. ఈ బాలిక యొక్క పోషణ చిన్నప్పటి నుండీ తండ్రియే భరించవలసివచ్చినది. ఈమె బాల్యములో అతి రూపవతియగుటచే అందరూ "ఛబీలీ" అని పిలుచుచుండెవారు.

మనూబాయి బాల్యము నుండి సమస్త విద్యలతోను కళా నైపుణ్యము కలిగియుండెను, బిట్టూరు నందుగల పీష్వా మహారాజు దత్తపుత్రులు రావు సాహెబ్, నానాసాహెబ్‌లతో చెలిమి కేయుచు వారితో ఆటలతోను-పాటలతోను పాలొని అతి చాకచక్యము చూపుచుండెడిది కాల క్రమణంలో రోజులు దొర్లిపోతుఉంటాయి.

ఈ క్రమణంలో నిరంతర సమస్యలను దాటివేస్తూ శీఘ్ర గమనానికి చేరడమే జీవితంలో ఒక మహత్తరమైన ప్రణాళిక నులయా నిలంతో కలసి సుగంధ పరిమళాలు దేహ వ్యాప్తమై హృదయాన్ని ఆనంద వీచికల నోలలాడించెది-బాల్యంలోనే. బాల్య దశలోనే, హృదయాలలో దాగియున్న శక్తులు పైకి పులికి వ్యక్తి మనో ధైర్యాన్ని అచంచల విశ్వాసాన్ని, పరాక్రమాన్ని ప్రసాదిస్తాయి. ఒకనాటి పసిడితునకలు ఆమె జీవితములో మార్గజ్యోతిగా పరిణమిస్తాయని ఎవరు చెప్పగలరు?

ఒకనాడు బాజీరావు దత్తపుత్రులు ఏనుగుపైఎక్కి స్వారీచేయుచు ముందుకు పోవుచున్నారు. అటువంటి సమయములో తన్నుకూడా ఏనుగుపైఎక్కించి కోమని ప్రాధేయ పడుతుంది. కాని ఏనుగు ముందుకు సాగిపోతుంది. ప్రక్కన ఉన్న తాతయ్య ఆమెను వెనక్కులాగి. నిరుత్సాహంతో నిస్పృహ చెందుతూ మిన్నకుంటాడు. అప్పుడు మన్నూబాయి కోపావేశముతో మృదు మధురమైన పసిడి తునకలతో "తాతయ్యా, నా జీవితంలో ఒక ఎనుగేమిటి. ఇటువంటివి వంద ఏనుగులు ఎక్కితా అని అంటుంది" ఈ బాలికయొక్క మనోనిశ్చయానికి. దృఢ సంకల్పానికి నివ్వెరపోతూ ఆ చిన్నదాన్ని ముద్దాడుతూ ఆమెను ఆశీర్వదిస్తాడు.

ఒక దినము ఝాన్సీ దర్బారు నుండి తాంత్యా దీక్షితుడను ఒక గొప్ప జ్యోతిష శాస్త్రవేత్త బిట్టూరుకు వేంచేసినాడు. మవురల్ వంకు మన్నూబాయి వివాహ విషయమై ఈ జ్యోతిష శాస్త్ర వేత్తతో సంప్రదించాడు. ఈ జ్యోతిష శాస్త్రవేత్త మన్నూబాయి అదృష్ట లేఖలకు ఆశ్చర్య భీకితుడైనాడు, ఆమె రామన్న భారతదేశ చరిత్రలో ఉత్తమోత్తమమైన స్థానాన్ని అలంకరించ కలదని గ్రహించుకున్నాడు ఈ విషయం ఎవరికీ తెలియ బుచ్చలేదు. వెంటనే ఝాన్సీ రాజ్యమునకు వెడలి మహారాజు గంగాధర రావుతో ఈమె భావి జీవిత విశేషాలను గూర్చి కన్నులకు కట్టినట్లుగా విపుల వరుసగా ఆమెను తన సహధర్మ చారిణిగా చేసుకోనవలెనని కోరినాడు. ఈ జ్యోతిష శాస్త్రవేత్త చెప్పిన విషయాలయందు గంగాధరరావుకు దృఢ నమ్మకము గలదు. నుదుట వ్రాయనిదే, నోట పలకదుకదా! ఝాన్సీ మహారాజు గంగాధరరావుతో 1842వ సంవత్సరమున మన్నూబాయి వివాహము అతి వైభవముగా జరిగింది. అత్తవారి ఇంటికి రావడంతోడనే మన్నూబాయి పేరు "లక్ష్మీబాయి" అని మార్చబడింది. మూరవుపంతులుకూడా ఝాన్సీ దర్బారులో నెలకు 300రూపాయల జీతముపై సేనావతి పదవి నొసగబడినది.

ఝాన్సీ రాజ్యము మధ్యప్రదేశ్‌లో బుందెల్ ఖండ్ అనే ప్రాంతములోనిది. ఆంగ్లేయుల అధికార తృష్ణ అలనాటి నుండి భారతదేశము యావత్తూ వ్యాపించి యున్నది. వీరు ఎంతసేపు రాజ్యాలను, ఆస్తానాలను కైవసం చేసుకునే నిమిత్తం ఇరుగు పొరుగు రాజులకు, ఆస్తానాధి పతులకు అతఃకలహాలు రేపెట్టడం - ప్రధాన లక్ష్యంగా భావించారు. ఆంగ్లేయుల రాజ్య విస్తరణకు వారి పరిపాలనా వ్యవస్థను ఇచ్చట బాహాటంగా నిర్మించుటకు, వారి మతము-సంస్కృతి ఇచట వ్యాప్తి చెందించుటకు-వ్యాపారమునే కేవలముగా ఆధారము చేసుకుని జరిపించుచున్న వీరి నిత్య కార్యక్రమాలు. అంతేకాదు. చరిత్రలో, న్యాయశాస్త్రములో పరిపాలనా అనుభవములో సంస్కృతంలో తలనెరిసిన అనుభవజ్ఞులను కిన్నపరచి రాజ్యాధికారాన్ని చేబట్టడము మరియొకతంతు ఈ విధంగా భారతదేశములో ఆంగ్లేయుల అధికార తృష్ణ విపరీతంగా పెరుగుతూ ఉంది. గంగాధరరావు సింహాసనాధీసుడు కాకముందే ఆంగ్లేయులు ఝాన్సీరాజ్యములో కూడ అనేకములైన విధులను ఏర్పరచి రాజ్యాన్ని పాలించుటకు అనుమతినిచ్చారు. అయితే గంగాధరరావుకు సంపూర్ణాధికారము నొసంగలేదు. సర్వాధికారములు వారి గుప్పెటనుంచుకుని నామ మాత్రముగా రాజ్యాధినేష్టను చేసినారు ఏవిధంగా అయితేనేం! గంగాధరరావు పరిపాలనా వ్యవస్థను సమర్థవంతముగా నిర్వహించగల పరిపాలనా దృష్టిఅని ప్రముఖ స్థానాన్ని అలంకరించుచునిగాడు. ఆంగ్లేయులను అణగత్రొక్కడం లాంటి ఒక మహత్తరమైన కార్యాన్ని సాధించే నిమిత్తం దేశభక్తుల సమిష్టి కృషి కావాలి. లక్ష్మీబాయి గంగాధరరావు ఏవిధంగా మహోన్నతమైన ప్రేమ, వాత్సల్యంతో చూచుచున్నాడో ఆ విధంగానే గంగాధరరావుకు ప్రజలకు అన్యోన్యమైన సంబంధ సంపర్కాలు మేళవించగలిగాయి. ఈ సంతోషానికి తోడు లక్ష్మీబాయికి పుత్రసంతానం కలిగింది, గంగాధరరావు అమితమైన సంతోషముమునిగి ఆనందపరవశుడయ్యెను. కాని ఆ సంతోషానికి విషాదం కూడా సంభవించింది. పట్టుమని మూడు నెలలు నిండక మునుపే ఆ పసిబాలను మృత్యుదేవత వరించింది. ఝాన్సీరాజ్యమంతే నల్ల మేఘాలు ఆవరించాయి. కన్నీటి బిందువులతో రాజ్యమంతా కుంభ వర్షం కురిసింది.

నానాటికి పుత్ర వియోగం వల్ల విషాదం — విచారం వృద్ధి చేయుచున్నాయి. దత్తత చేసుకొనవలెనని ఉద్దేశ్యము కలిగినది. దగ్గర సంబంధములో గంగాధరరావు అనే ఒక పసిబాలుని దరికిచేర్చి రాజలాంఛనాలతో దత్తత స్వీకారం జరపబడింది. ఈ బాలుని నామధేయము మాత్రము దామోధరరావు అని చేయబడింది. ఈ దత్తత స్వీకారమునకు కూడ ఆంగ్లేయుల అనుమతి పొందవలసివచ్చింది. కాని మహారాజు ఆరోగ్యము నానాటికీ క్షీణిస్తూంది. మనోవ్యధ నానాటికి వృద్ధి చెందుతూఉంది,ఎట్టకేలకు ఆకాశం మండి ఒకమహోజ్వలమైన నక్షత్రంరాలిపోయింది. 1858 వ సంవత్సరము, నవంబరు నెల 21 వ తేదిన గంగాధరరావు స్వర్గస్తుడయ్యెను. భర్త మరణముతో ఆమె కుడిచెయ్యి విరిగిపోయినట్లయ్యెను.

ఒకవైపు పుత్రవియోగము—మరొకవైపు భర్తవియోగము అన్ని విధాలా ఆమెను కష్టాలు ఆవరించాయి. అయితేనేం! కష్టాలను చిరునవ్వులతో ఎదుర్కొంటూ ముందు తరాలవారికి ఆదర్శవరుసలుగా ఉండే నిగ్రహశక్తి నూటికి కోటికి ఒకరికి మాత్రమే సృష్టిలో ప్రతి విషయంలోని చైతన్యాన్ని చూడలేని వారు జీవిత సారస్వాన్ని ఆస్వాదించలేకపోతారు, సంతోషం సామాన్యంగా అన్ని విధాలా పొంగి పొరులుతూ ఉంటుంది. కాని దాన్ని నిరాఘాటంగా ప్రవహింపచేసి ఆసంతోషాన్ని కష్టాలు వచ్చినప్పుడు అదేవిధంగా భావించగలిగారు, అప్పుడే జీవితం చక్కటి స్తాయిని అందుకుంటుంది. ఎల్లప్పుడు విచారంతో విచారిస్తుఉంటే సమస్యలు గట్టు కెక్కవు.

మహారాజు గంగాధరరావు స్వర్గస్తుడైన తరువాత ఝాన్సీ రాజ్యములనేక విధాలుగా పరిశ్రమ చెందింది. స్వర్గీయ గంగాధరరావు దామోదర రావును దత్తత చేసుకోవడం గురించి ఆంగ్లేయుల తిరస్కరించారు. ఝాన్సీ రాజ్యము బ్రిటిష్ రాజ్యంలో కలిపి వేయబడి మహారాణి లక్ష్మీబాయికి నెలకు 5000 రూపాయల భత్యము ఆమె జీవితాంతరము వరకు ఇచ్చుటకు నిర్ణయించిరి. ఆమె రాజమహాలు విడచి పట్టణములో ఒక మహల్లో ఉండవలసి వచ్చింది. రాజ్యాక్రాంతము గురించి ఆమెలండన్ నగరమునకు కొంతమంది మేధావులను పంపి అప్పీలు చేసుకున్నది కాని అది కూడా ఈ క్రూర శక్తుల ముందు రాణించలేక పోయింది. మొట్ట మొద

(మిగతా 8వ పేజీలో)



హిందుస్థాన్ విమానాల కర్మాగారంలో ఒక దృశ్యం.

## హీరోయిన్ ఆత్మకథ

రచన: అమర్‌జీ

చలన చిత్రాల్లో నేను ప్రస్తుతం ఓ పెద్ద హీరోయిన్‌లా చలామని అవుతున్నాను. నా పేరు ఆంధ్రప్రాంతపు నలుమూలలా వ్యాపించి పోయినట్లు గ్రహించుకొని చాలా గర్విస్తూనే ఉంటాను.

నేను కళా ప్రపంచంలో యింత తేజోవంతంగా ప్రకాశిస్తున్నాను నన్ను పైకి తీసుకరావడానికి తోడ్పడిన ప్రతి కళా పిపాసికీ ధన్యవాదాలు. అర్పించక తప్పదు.

ప్రస్తుతం నేను హీరోయిన్‌లా నటిస్తూన్నాను అంటే తెరమీద చాల జాలిగల్ల దానిగా. పతివ్రతగా, ఉత్తమయిల్లాలుగా, యింతెందుకు సకల సద్గుణోపేతగా-నటిస్తూన్నాను.

కాని ఒక పర్యాయం. నాభూత కాలపు అగాధాల్లోకి తొంగిచూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది ఏందుకంటే ప్రేక్షకులు భావిస్తున్నట్లు నేమ సద్గుణోపేతను గాను. మాన-మర్యాదలు నశిస్తాయని తెలిసినప్పటికీ, కళాభి- మానం చేత కళా ప్రపంచంలో స్థిరస్థాయిగా నిలబడి పోవాలనే ఆ కాంక్షచేత చిత్ర-కళా-జగత్తును ఎన్ని అడ్డంకు లొచ్చినా అట్టి పట్టుకొనే వచ్చాను.

మొదట్లో ఏక్స్ట్రా గూప్‌ను పోగుచేసే ఒక ఆసిస్టెంటును మంచిచేసుకోవాల్సి వచ్చింది. లేకపోతే బాల్యంలోనే తల్లి దండ్రులు గతించి పోయిన, నాలాంటి పేద ఏశాకికి స్టూడియో-లోనే అడుగెట్టడానికి వీలు పడేది కాదు అంటే ఆవకిస్థితి-లో ఆ ఆసిస్టెంటు యొక్క కామవాంఛకు గురికాక తప్పలేదు యవ్వనంలో అప్పుడప్పుడే ఆడుగెట్టిన నాకు, అదే మొదటి ప్రేమకలాపం.

కొన్నాళ్ళతో అలా ఎక్స్ట్రాగా నటిస్తూ నృత్యం—గూడా నేర్చుకొన్నాను, అప్పటికి నాలో పూర్ణయవ్వనావస్థ పొట మరించింది. నా అంగసౌష్టవం, ముఖంలోని భవభావాలు "ఫిలిం-ఫోటోగ్రఫీ" కి చాల సూటబుల్"గా ఉండేవి, ఏమైతే నేమి! మరికొద్ది రోజులకే ఓక సుప్రసిద్ధ నాట్య-తారగా గోడలమీద ప్రసిద్ధి కెక్కాను.

అయితే అబ్బబ్బ! ఈ సినిమా తెరవెనుక-జీవితం మామూలు ప్రజలు అనుకొనేంత ఉత్కృష్టంగా ఉండదు. అనేక కష్ట నష్టాలకు గురికావలసి వస్తుంది.

ఏదో మిషనే నా వక్షోజాలని కాకని మేకప్—మ్యాన్ లేదు! "నీరూపు నగ్నమంగా పడేలా చేయను" అని భయపెట్టి నమ్మి అనుభవించిన యిద్దరు ముగ్గురు కెమెరా- మెన్‌లూ ఉన్నారు:

ఇంకా బాగా ప్రసిద్ధికి రావాలంటే తప్పని సరిగా నిర్మాత దృష్టిని ఆకర్షించక తప్పదు. ఈ సలహాను-అనుభవం గల్గిన కొంత మంది నాస్నేహితురాండ్రే యిచ్చారు. కనుక నా అంతట నేనే కొంతమంది నిర్మాతల కామతృష్ణను దీర్చాను-ధనాపేక్ష లేకుండానే!

కళామాతకు సేవచేస్తూన్న నాకు యవ్వనంలో మిడిసిపడ్తూన్న నాకు పైన చెప్పబడి నటువంటి ఘట్టాలు తప్పవాలుగా కన్పట్టలేదు. ఇకముందు గూడా, అలాంటి కష్టాల్ని, తిప్పల్ని పూలమాలలుగా అలంకరించుకొని జీవిత పథంలో సాగిపోయాను.

ఎందువల్లంటే-మాన - మర్యాదలు మంటగల్పుకొనే పరిస్థితి నాకేర్పడిందని నాపై జాలి చూపేవాడు ఒక్కడూ లేకపొయ్యాడు. సినిమా రంగంలో నాకూ ఒక భావమేర్పడింది. ఏదో విధంగా చిత్రపరిశ్రమంలో ప్రథమంలో ఉండే కష్టనష్టాలన్నీ భరించాను గదా! ఇంకొంచెం ఓపిక పట్టి ధనాన్ని చేకూర్చుకున్నట్లయితే యీ యిక్కట్లన్నీ తొలగించుకొని మర్యాదగా బ్రతకొచ్చు" అని నర్తకిగా ప్రసిద్ధి గాంచిన కొన్నాళ్లకు ఒక "మ్యుజిషియన్" నాతో ప్రేమకలాపాలు సాగించడం మొదలు పెట్టాడు అతనూ అందగాడే, కాస్తో కూస్తో డబ్బు గడిస్తూనే ఉన్నాడు. చివరికో పుణ్యదినాన మేమిద్దరం "సివిల్" మేరేజ్ చేసుకొన్నాము.

2

మరి రెండు మూడు సంవత్సరాలు గడవగానే "హీరోయిన్" అవకాశము దొరికింది.

ఇక రెండు చేతులా సంపాదించ సాగాను. కొద్దిరోజులలోనే ఒక మేడ గూడ కొన్నాను.

ఇప్పుడు నాచుట్టూ, నాకటాక్షప్రాప్తికై తిరిగే నిర్మాతలకు తరుగు లేదు.

ఇంత డబ్బు సంపాదించడం మొదలెట్టిన తర్వాత గాని నన్ను మా ఫిలిం-కళాకారుల సంఘంలో గౌరవంగా చూడ్డం లేదు. నేమా యిదివరకులా స్వేచ్ఛా ప్రవృత్తిని విడనాడి, గంభీరంగా గుట్టుగా నాభర్తతో సంసార నౌకను నడుపుతున్నాను.

నా భర్త అదో తరహా మనిషి. నేనప్పుడప్పుడు నాజీవితంలోని తప్పులను వారిముందు ఏకరువు పెడ్దామనుకొని వాటిని కొంచెం బహిర్గతం చెయ్యగానే అవన్నీ యిప్పుడెందుకు లెద్దూ. తప్పు చెయ్యని వాళ్లంటూ ఎవళ్లూ ఉండరు" అని ఖండిస్తూంటాడు.

3

మరి కొన్నాళ్లల్లో యింకో ప్రసిద్ధి "హీరో" తో పరిచయ మేర్పడింది. ఆ పరిచయం స్నేహంగా మారింది. ఆస్నేహం క్రమ క్రమేణా ప్రేమలోకి దిగింది.

ఆహీరో వివాహితుడే. అతనికో పుత్రుడు కూడా, నేనూ యిప్పటికి యిద్దరి బిడ్డల తల్లినై కూర్చొన్నాను, అతనిపేరుశివం.

శివం గొప్ప పిలిం-అభినేతే గాకుండా అనేక యితర విషయాల్లో గూడా ప్రజాభిమానాల్ని చూరగొన్నాడు, తెలుగువాడు లోని ఓప్రాంతంలో కరువు కాటకాలు విజృంభించి నప్పుడు నాటక ప్రదర్శనల ద్వారా డబ్బు గడించి కరువు బాధితులకు సాయపడ్డాడు. అనేక సంస్థలకు దానాలివ్వడం చేత చిత్ర పరిశ్రమల్లో అవర

# ఈవారం గ్రహబలం

## 22-4-1962 మొదలు 28-4-1962 వరకు

### గ్రహస్థితి

మేషంలో రవి, బుధులు, మేష వృషభాలలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు మకరంలో శని, కేతువులు, కుంభంలో గురువు మీనంలో కుజుడు వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.

### మేషం

(అశ్విని, భరణి కృత్తిక)

మీప్రయత్నాలు కలిసివస్తాయి. ప్రారంభంలో కొద్దిగా కాకులు,మాంద్యం కనిపించినా చివరకు అన్ని విధాలా ఫలప్రదంగా నెరవేరతాయి. మీరు ఆర్థిక విషయంలో అధైర్య పడవలసిన పనిలేదు. మీ అవసరాలకుడబ్బు చేతి కందుతుంది. కుటుంబంలో ఉత్సాహం తోడ్పాటు, శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. విందులలో పాల్గొంటారు. పెద్దల దర్శనం చేస్తారు. పాత నలభాలు మీపురోభివృద్ధికి తోడ్పడుతాయి. మీమాట మంచితనంతో అందరి తోకలిసి కట్టుగా ఉంటారు లలితకళలు నాటకాలంకారాలలో ఉత్సాహం పెరుగుతుంది. నూతన సహవాసాలు చేస్తారు. భాగస్తులతో వ్యాపారాభివృద్ధిని గురించిన ఆలోచనలు చేస్తారు. ముఖ్యంగా నూలు, గుడ్డలు, ఫ్యాన్సీ సామానుల వ్యాపారం లభిస్తుంది. ఉద్యోగంలో నూతన ప్రయత్నాలు చేసి సత్ఫలితాలు పొందుతారు ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొండి వాతాంతమందు కాంట్రాక్టుపనులు అనుకూలించును సంతాన విద్యా విషయాలను గురించి ఆశాంతి పడతారు.

### వృషభం

(కృత్తిక2,3 4 రోహిణి,మృగశిర 1 2)

పరిస్థితులు మెరుగుగా కనబడతాయి సుబ్బుపొరలు పోయి స్వచ్ఛమైనవాతావరణం కనపడుతుంది.మీకు వ్యతిరేకంగా ఉన్నవారి మనసుమారి మిత్రులవుతారు మీ ప్రయత్నాలు లేకుండా అధికారులు సహాయం చేయాలనే బుద్ధి కల్గుతుంది. రాజకీయాలలోకి కొందరు మిత్రులులాగుతారు. ఆదాయకిలోవిశేషం కనపడదు బంధుమిత్రుల నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి స్వల్ప ఋణాలు చేయవలసి ఉంటుంది, కుటుంబ విషయాలలో ఇతరులు జోక్యం కలుగచేసుకోవడంవల్ల మనస్తాపాలు ప్రారంభమౌతాయి.ఎవరో ఒకరి ఆరోగ్యం అతృప్తిగా ఉంటుంది. సంతానం విద్యాభివృద్ధుల ఫలితాలు సందేహం కల్గించుమ. ముఖ్యమైన వ్రాతకోతలు అగ్రిమెంట్లు వారప్రారంభంలో పూర్తి కాయంది. కాంట్రాక్టువనులు మామూలుగా సాగిపోతాయి. యంత్రములకు సంబంధించినవారికి ఇంజనీర్లకు కాలం బాగుంది. పెద్దల సాంగత్యం చేస్తారు. ఉద్యోగంలో మీ సహచరులతో జాగ్రత్తగా ఉండండి. ఇతరులు చేసిన పొరపాట్లు మీ మీదకు తోసి అందరూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. కమీషన్ వ్యాపారంలో లాభాలు పొందుతున్నారు. వారాంతమందు నిద్రాభాగ్యాలు రావచ్చు.

### మిథునం

(మృగశిర 3 4. ఆరుద్ర, పునర్వసు 1 2. 3)

రోజులు బాగున్నాయి. ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. కాని ఒక్కటి మాత్రం మరచిపోకండి. ఆశకు మిత మనేది ఉండాలి. ఎంత వచ్చినా ఇంకా రావాలనే ఉంటుంది. అయితే పూర్వ జన్మలో ఎంత పెట్టి పుట్టే మో అంతే వస్తుంది. తొందరపడి పరిగెత్తితే ఉన్నదానికి మోసం రావటమే కాని ఫలితముండదు మీ మెప్పు పొందడానికి కొందరు మిమ్మల్ని ఉబ్బించి వారి స్వలాభాలు చక్కచేసుకోడానికి ప్రయత్నాలు చేస్తారు. అటువంటి వారితో జాగ్రత్త ఉండడం చాలా అవసరం. మీరు పనిచేసే ఆఫీసులలో మీరు ఊహించని మార్పులు వచ్చును. అధికారులకు ట్రాన్సుఫరు రాగల సూచనలున్నవి ఆ సందులో మీకు కూడా కొంత మేలు జరుగు అవకాశాలు కన్పించును. వ్యాపారంలో పెట్టుబడులకు పెద్ద మొత్తాలు అవసర ముంటుంది. అందును గురించి ఇతరుల సహాయం పొందుతారు. దేవతా దర్శన భాగ్యం లభిస్తుంది. పిల్లల వల్ల సంతోష వార్తలువింటారు. ప్రయాణావసరాలు కల్గును. కాంట్రాక్టు పనులలో ఇతర తొందరల వల్ల ఎక్కువ శ్రద్ధ వహించ లేరు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు.

### కర్కాటకం

(పునర్వసు, 4. పుష్యమి, ఆశ్లేష)

కాలమాన పరిస్థితులు గమనిస్తూ కృషిచెయండి పనులు నెరవేరుతాయి. బంధుమిత్రుల ప్రోత్సాహ ముంటుంది స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో అటంకాలు తొలగి లాభదాయక సూచనలను కల్పించును స్వల్ప విషయాలలో కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలు వచ్చే అవకాశాలున్నవి. పారమార్థిక చింతన పెరుగుతుంది. విద్యావ్యాపారాలలో అనుకూలవార్తలు వింటారు. ప్రయాణాలుచేయకుండా పనులు జరుగుతాయి. దూరబంధువులనుండి జవాబులు వచ్చును. నగలు నాణ్యాలు కొంటారు. వాహనసుఖం పొందుతారు. స్త్రీలవల్ల లాభపడతారు. సకుటుంబ ఆనందం పొందుతారు, ఆర్థిక ప్రయత్నాలు కలసి వస్తాయి మాతన పరిచయాలు చెస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. కోర్టుకచ్చేరి వ్యవహారాలు అనుకూలించును కంట్రాక్టుపనులు ఉత్సాహంతో జరుపుతారు. నౌకర్లను పెంచుతారు. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. తీరిక ఉండదు. స్థిరాస్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగులలో సంతోషం ఉండును. ఉద్యోగంలో అతృప్తిగా ఉంటారు.

### సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర 1)

మీకు గౌరవ మర్యాదలు పెరిగే కాలం, మీరు ఏ విషయంలోను తొందరపడకుండా ఎదుటివారు చెప్పింది విని మీకు న్యాయమని తోచినది చేయండి. కొందరు మిమ్ములను అనవసరపు వ్యవహారాలలో ఇరికించాలని ప్రయత్నం చేస్తారు. మీకు విసుగుదల కల్గి బంధువులకు నిష్ఠూరంగా మాట్లాడుతారు. మీ నిజాయితీ తెలుసుకొని చివరకు మిమ్ములను గౌరవిస్తారు, దూర ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. పెద్దల సాంగత్యం లభిస్తుంది. ధనవృద్ధికి అవకాశాలు లభించును. దేవతాదర్శనం చేస్తారు. పై అధికారులలో ట్రాన్సుఫర్లు, మార్పులు వచ్చు ఉద్యోగంలో ఉత్సాహం కల్గే సంఘటనలు కల్గును. శుభకార్యాలు నిర్ణయిస్తారు. నగలు, విలువగలవస్తువులు కొంటారు. అధికారులవంటి పెద్దలను గౌరవించడానికి డబ్బులు ఖర్చుచేస్తారు విద్యాభివృద్ధికి అవకాశాలున్నవి. శుభసంతోషవార్తలు వింటారు. గవర్నమెంటుకు సంబంధించిన లెక్కల పనులు పూర్తిఅవుతాయి. కాంట్రాక్టు పనులకు పోటీలు వస్తాయి. వ్యాపారంలో ధైర్యంతో నిలబడగల్గుతారు.

### కన్య

(ఉత్తర 2, 3. 4, హస్త. 1 2)

మీకృషికి ఆలోచనలకు లోపం లేదు. బంధు మిత్రుల కంటె ఆధిక్యంగా ఉండాలని శ్రమపడతారు, మీకు ప్రతిఅడుగుకు ఆటంకాలు ఎదురౌతూ ఉంటాయి. ఆకస్మికపనులు చేసే వారెగాని మీకుసహాయం చేసేవారుండరు. ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. అదాయానికి ఇబ్బందిగా ఉండదు. ఖర్చులు పెరుగుతాయి, మీరు అనుకోకుండా బంధువృద్ధి కలుగుతుంది. పెద్దలనుండి విలువు వస్తుంది. ప్రయాణాలు చేస్తారు ఆహార విహారాలలో అతిగా పోవడం వల్ల గర్భకోశ సలత కల్గుతుంది. బయట వ్యవహారాలలో ఉన్న అశాంతి కుటుంబ సుఖంవల్ల మరచిపోతారు. మిత్రుల సంతోష కార్యాలలో కృషి చేస్తారు. కాంట్రాక్టుపనులకు పోటీ లుంటాయి, వది మందితో వ్యవహరించడంవల్ల మనుష్య తత్వాలు అర్థమవుతాయి. యంత్రములు, వాహనములకు డబ్బు ఖర్చుఅవుతుంది. ఇతరులకు హామీలు వగైరాలు ఉండే సమయంకాదు. వృత్తివ్యాపారాలలో మీ శ్రమకు తగినఫలితం కనపడదు. ఉద్యోగాలలో మాట వస్తుందనే అనుమానాలు కల్గును, వారమొత్తంమీద 22, 23, తేదీలు కొంతమేలుగాను, ఉత్సాహంగాను ఉండును

### తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ,1 2 3)

మీకు సాహసం ఏక్కువ. అందువల్ల కొన్ని నందర్భాలలో. వాని వృద్ధులు ఆలోచించకుండా శక్తికిమించిన పనులు తలపెడతారు. ఫలితం తో సంబంధం లేకుండా మీ దర్శాన్ని మీరు నిర్వహించుకుంటారు. వచ్చే అడ్డంకులను లెక్కచేయరు. శరీర శ్రమ ఎంతైనా ఓర్చుకుంటారు. దైవబలంకంటే ఆత్మబలం పెద్దది అనే విశ్వాసంగల మనుష్యులలో మీరొకరు. జ్యోతిషమంటే ఒకప్పుడున్న నమ్మకం ఇంకొకప్పుడుండదు. అవసరమైనప్పుడు ముందువెనుకలు చూడకుండ డబ్బు ఖర్చుచేస్తారు, వివాదాలలో పట్టుదలలు వహిస్తారు.ఒక మిత్రుని సహాయం కొరకు మీ వలుకుబడిని వినియోగిస్తారు దూరబంధువులలో ఒకరికి అనారోగ్యం చేస్తుంది. కాంట్రాక్టుపనులు శ్రద్ధగా వహిస్తారు. భూములు గృహములు లభిస్తుంది. పిల్లలవల్ల సంతోష వార్తలువింటారు. ప్రయాణావసరాలు కల్గును. కాంట్రాక్టు పనులలో ఇతర తొందరల వల్ల ఎక్కువ శ్రద్ధ వహించ లేరు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు.

### వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొన్ని కారణాలవల్ల మీరుపనులయందు అధైర్యపడతారు. మీమీద ఆనవసరపు పుకార్లు లేదిస్తారు. మీకు సంబంధములేని విషయాలు వచ్చి పడతాయి. ఎన్నిచికాకులు కల్గించినా ఒకమిత్రుడు మీకు అండగాఉండి అంగరక్షకుడిలా ఉత్సాహాన్ని కలిగించే ప్రయత్నం చేస్తాడు. ఖర్చులు తగ్గించలేరు. ఆదాయం కనిపించదు. సమయానికి సహాయంకూడా లభించదు. అందువల్ల చికాకులు. బాధలు కలుగుతాయి ముందుముందు లాభించే పనులు చేతిలో ఉంటాయి. చేతిలో వెన్న పెట్టుకుని చేతికి చెతికినట్టుగా ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీలు అగ్రిమెంట్లు మీరుఊహించిన ప్రకారం సాగవు ఎంతశ్రమపడినా సుఖం కనపడదు. దాయాదులతోను. భాగస్తులతోను సంప్రదింపులు జరుపుతారు. దూరదేశంనుంచి సంతోష వార్తలు వచ్చును. ఆరోగ్యాలుతృప్తిగా ఉండవు. కోర్టువివాదాలకు కాలం వ్యతిరేకంగా ఉంది, వృత్తి వ్యాపారాలు శ్రమకు తగిన ఫలితాలు పొందలేరు. ఉద్యోగంలో అతృప్తిగా ఉంటారు.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ.)

మీరు ఏ పనులు చేసినా గౌరవానికి ప్రాధాన్యత నిస్తారు. ఇతరులతో వ్యవహరించే టప్పుడు జాగ్రత్తగా ఉండండి మీరు ఏ విధంగానైనా ఉద్రేకం కల్గించి బయట లాగాలనే అసూయా పరులు కొందరుంటారు. మాటలలో మెత్తదనం చూపించకండి. ఎదుటి వారికి కోపం వచ్చినా న్యాయాన్ని నిష్కర్షగా మాట్లాడండి. ఇతరులకు హామీలుండడం ఉపకారాలు చేయడం పద్ధతి మానుకొండి ఖర్చులు పెరిగి పోతాయి. రావలసిన వడ్డులు నెతికందుతాయి. రైవకార్యాలలో పాల్గొంటారు. భ్రాతృవర్గపు బంధువులనుండి వార్తలు వచ్చును ప్రయాణాలు చేయడం మంచిదికాదు ఆ జాగ్రత్త వల్లగాని వస్తు నష్టం కలుగవచ్చును కొద్దిగా ఆరోగ్య భంగం కలుగు సూచనలున్నవి ఆహార విహారాలపట్ల జాగ్రత్త అవసరం కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు మీరనుకున్న ప్రకారం జరుగవు. పోటీలు కూడా ఉంటాయి వృత్తివ్యాపారాలు మెళకువగా నడిపిస్తారు. ఉద్యోగం మర్యాదగా గడుపుకుంటారు. 24 25.26 తేదులు గుడ్డిలో మెల్లగా ఉండును.

### మకరం

(ఉత్తరాషాఢ 2 3 4. శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీకు ప్రతిబంధకాలు వచ్చే కొద్ది ధైర్యం పెరుగుతుంది. పనులు నిర్విఘ్నంగా నెరవేర్చుకుంటారు. కొన్ని విషయాలలో పోటీదారులు ఉన్నవారిని జయించ కల్గుతారు. ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. స్త్రీల ప్రోత్సాహముంటుంది. ఆర్థిక వృద్ధిని గురించి చెసే కృషి కలసివస్తుంది. బంధువరం కార్యాలలో తలదూర్చి వారికి ఉపకారం చేస్తారు పిల్లల శుభసంతోష కార్య ప్రయత్నాలు అనుకూలించును విద్యావ్యాసంగాలలో సంతోషవార్తలు వింటారు. దూర బంధుమిత్రులనుండి విలువు వస్తుంది. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. కవుళ్లు, కరపాలు పూర్తి అవుతాయి. మీకింద పని చేసేవారు మీకు సహాయంగాఉండి మీరు శ్రమపడకుండా పనులు జరుపుతారు. మీకు పదిమందితో సంబంధ ముండడం వల్ల ప్రపంచక మంచిచెడ్డలు అనుభవానికి వచ్చును. కాంట్రాక్టుపనులు శ్రద్ధతో నిర్వహిస్తారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ముందుకు నడుస్తాయి. ఉద్యోగంలో సహచరుల మీద అనుమానాలు కల్గును

### కుంభం

(ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరు అభివృద్ధికి పోగల అవకాశాలు కన్పించును, మీబుద్ధి బలానికి తగినట్లు కాలంకూడా కలిసి వస్తోంది. పనులలో ఆటంకాలు తొలగి ముందుకు పోకల్గుతారు. పరిచయస్తుల సంఖ్య పెరుగుతుంది. పెట్టుబడులకు గొప్ప వారి సహాయ ముంటుంది. డబ్బు చిక్కుబడుడవు. అధికారులను సంతోష పరుస్తారు. ప్రయాణాలు చేస్తారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి. బంధువులకు శుభ కార్యనిర్ణయాలకు సహాయం చేస్తారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉత్సాహం కల్గుతుంది విలువగల వస్తువాహనాలు కొంటారు. వ్యవసాయపనులయందు శ్రద్ధ పెరుగుతుంది, వళువృద్ధికి కాలం అనుకూలంగా ఉంది. జూబులువల్ల కొన్నిపనులు జరుగుతాయి. పిల్లలవల్ల ఆనందంకల్గుతుంది. కమీషన్ బేరాలు లాభించును. స్పెక్యులేషన్ పనులు తృప్తికల్గించుమ. సంఘములో మర్యాద మన్ననలు పెరుగుతాయి. వృత్తివ్యాపారాలు అభివృద్ధి ప్రయత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగంలో సంతోషం కల్గుతుంది.

### మీనం

(పూర్వాభాద్ర4 ఉత్తరాభాద్ర1. రేవతి)

మీ కృషి ప్రస్తుతంలో ఫలించకపోయినా. దాని ఫలితాన్ని ముందు ముందు పొందుతారు. తీరిక ఉండదు. ప్రస్తుతంలో ఫలితము కనబడదు. అదాయానికి మించిన ఖర్చులు చేస్తారు, కొందరిని నిష్ఠూరంగా మాట్లాడినిరోధాలు తెచ్చుకుంటారు. ప్రయాణాలు చేయకండి. యంత్రములు. వాహనములవల్ల గాయాలు తగిలే అవకాశాలున్నవి. పిల్లల విద్యాభివృద్ధులు ఆనందాన్ని కల్గించును. విద్యా నిమయములలో సంతోషవార్తలు వింటారు. అగ్రిమెంట్లకు అటంకాలు కన్పించును. స్థిరాస్తికి సంబంధించిన పనులు ఆలస్యమగును

### మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు .... .... .... .... ....
ప్రశ్న .... .... .... .... ....
పుట్టినస్థలము పేరు.... .... .... .... ....
సమయము .... .... .... .... ....
పుట్టిన తేది .... .... .... .... ....
నివాసము .... .... .... .... ....



భీష్మలో ఒక దృశ్యం

# మిత్రధర్మం

(శివ పేజీ తరువాయి)

గారింట్లో బట్టలు పోయాయి. పోలీసులు వచ్చి అన్నిసంగతులు చేసారు మేజిస్ట్రేట్ కూడా చూశాడు కాని జమీందార్ ఇంట్లో చిన్న దొంగతనం జరిగిందంటే బాలా తలవంపు అనిపించేంది. పైకి తనలో ఎవరినీ అనుమానించటానికి వీలులేదు పోయింది. జమీందారు సుబ్బారావు పిలిచి పేరేవుండమని చెప్పారు. అందుకు జీతంకూడా 20 రూపాయలు చేశారు సుబ్బారావు తన గదిలోకి వెళ్ళి కొన్ని కారణాలవల్ల ఇక ముందు చదువు చెప్పటం కుదరదని అందుచేత ఉద్యోగం ఒదులుకుంటున్నానని జమీందారుగారి చీటి రాసి పంపాడు

ఆ సాయంకాలం వేణు స్కూలు నుంచి రాగానే మాస్టారు గదిలోకి వెళ్ళిపోతాడు. అక్కడేమి లేదు. పాత పెట్టె కూడ కనపడలేదు. బట్టలు అరవేసుకునే తీగ అక్కడే వుంది. కాని దానిమీద మాస్టారి బట్టలులేవు. వేణు వరుగెత్తుకెళ్లి తండ్రి నడిగాడు.

"మాస్టారు ఎక్కడికెళ్లారు, నాన్నా?

"ఉద్యోగం వదిలి వెళ్లిపోయాడు" అన్నాడు కొడుకుని ఒళ్లోకి తీసుకుంటూ.

వేణు ఏడుపు మొదలెట్టాడు. జమీందారు రంగబాబుకు ఏమీ చెయ్యాటానికి తోచలేదు

రెండో రోజు ఉదయం అరుగుమీద కూర్చుని సూర్యుణ్ని లోపలికి చూస్తున్నాడు. ఇంతలోనే నౌకరుతో సహా వేణు ఎదురుగా నిలబడ్డాడు. వస్తూనే వేణు సుబ్బారావుని కావలించుకుని ఏడుపు మొదలెట్టాడు. కాని సుబ్బారావుకి కూడా దుఃఖం ఆగలేదు. కొద్ది క్షణాం వరకూ ఎవరూ ఏమీ మాట్లాడలేక పోయారు.

"మాస్టారు మాయింటి కెడజాముర రండి" అన్నాడు వేణు.

వేణు ముసలి నౌకరు వెంటపడ్డాడు ఎల్లాగైనా మాస్టారుని చూపించమని సామాను తెచ్చిన కూలివల్ల అడ్రసు తెలుసుకుని ముసలి నౌకరు వేణుని మాస్టారు దగ్గరకు తీసుకుని వచ్చాడు స్కూలుకు తీసుకుపోతూ.

సుబ్బారావు వేణుతోకూడా వాళ్ల ఇంటికి వెళ్లలేదు, అందుకు కారణం కూడా చెప్పలేకపోయాడు.

ఏదో విధంగా సుబ్బారావు బి. ఎ. ప్యాసయ్యాడు. ఎక్కడా నౌకరీ దొరికే అవకాశాలు ఏమీ కనపడటంలేదు. ఉద్యోగంలేకుండా పట్టణంలో వుండటం కూడా కష్టమే. తలికి కొద్దోగొప్పో ప్రతినెల పంపాలి తల్లికష్టాల్ని ఎన్నాళ్లు భరించగలదు. చాలా ఆలోచించి నౌకరీ వెతుకులాటకు బయలు దేరాడు. ఉద్యోగం దొరకటం కష్టమే కాని దొరక్కపోవటం వల్ల-- అంతకంటె కష్టపడాలి. అందుచేత అంత తొలి ఒక సందులో చిన్న ఇల్లుతీసుకుని తల్లిని తీసుకొచ్చాడు. తల్లి వచ్చినప్పటి నుంచి వెళ్ళి ప్రస్తావన చేస్తూవుండేది. అందుకు సుబ్బారావు సమ్మతించేవాడు కాడు. అంతేకాకుండా తను చెస్తూవుండే వేణుని ఇంటికి తీసుకురమ్మనేది. పెద్ద ఇల్లు తీసుకున్నాక వేణుని పిలుస్తానని చెప్పేవాడు

సుబ్బారావు జీతం 100 రూపాయలు అయింది. దానితో ఇల్లుకూడా మార్చుకున్నాడు. సందులో చిన్నఇల్లు ఖాళీ చేసి బజారులో పెద్దఇల్లు తీసుకున్నాడు.

అయినా ఒకమిందారు రంగబాబు ఇంటికి వెళ్ళటానికి కాని, లేక వేణుని తీసుకురావటానికి కాని ఏవిధమైన ప్రయత్నం చెయ్యటంలేదు

ఒకనాడు వేణు తల్లి కమల చనిపోయిందని తెలిసింది. వెంటనే జమీందారు ఇంటికి వెళ్లాడు.అప్పటికి వేణు వయస్సు 18. చిన్నవాటి మిత్రులు మళ్ళీ ఒకసారి కలుసుకున్నారు. మళ్ళీ ఎప్పటిలాగే రాకపోకలు జరుగుతున్నాయి. కాని ప్రస్తుత వేణు పరిస్థితులు తెలుసుకోటానికి సుబ్బారావుకి అట్టే కాలం పట్టలేదు. ఇప్పుడు వేణుకి మిత్రులు చాలా మందిఉన్నారు.మాటలు-చేతలు, సభ్యత అన్నిటిలోనూ మార్పు వచ్చింది. ఎప్పుడూ రేడియో దగ్గర కూర్చొని పాటలు వినటం స్నేహితులతో టి త్రాగటం సాయంకాలం మీ ఆర్టు సినిమాలు. మునుపటివేణు కాదని గ్రహించాడు సుబ్బారావు. ఇంటరు అయ్యాక బి. ఎ. కూడా చదవాలని అనుకుంటున్నాడు వేణు కాని వెళ్ళి బేరాల్లోపెట్టి కట్నం లాగాలని చూస్తున్నాడు తండ్రి. చనిపోయేముందు ఎమ్. ఎ. వరకూ చెప్పిస్తానని భర్తదగ్గరమాట తీసుకుంటే గాని ప్రాణం వదలలేకపోయింది కమల.

ఏమైనా ప్రస్తుతం వేణుకి తను అవసరమైన వస్తువని గ్రహించాడు సుబ్బారావు. అతన్ని వేణు ఏడుస్తూ కావలించుకున్న దృశ్యం కళ్ళకుకట్టినట్లు అయింది. కాని ఇప్పుడు ఆవేశం కాదు. ఆ ఇల్లూకాదు. తనని ఇప్పుడు ఎవరు పిలుస్తారు. "మాస్టారూ" అని

వేణుని అప్పుడప్పుడు తనింటికి భోజనానికి రమ్మని పిలుద్దామనుకున్నాడు కాని సాహసించలేక పోయాడు. ఆఖరుకు ఒకసారి ఇంటికిరమ్మని పిలుద్దామనుకున్నాడు. దానివల్ల ఏమీ ప్రయోజనంలేదని మానేసాడు. ఇంటివద్ద తల్లి మాత్రం రోజు బాధపడేంది. వేణుని తీసుకుని రమ్మని నౌకరికి ఒకవాడు నవ విద్యార్థిని ఆహ్వానించటానికి వెళ్లాడు.

"నేను మీనాన్నగారిని అడిగిరానా" అన్నాడు వేణుతో "అయనాక్కూడా ఏమి అక్కర్లేదు మాస్టారు నేను ఇంకా చిన్న పిల్లాడ్నిగా కాదుగా" అన్నాడు వేణు. మాస్టారింటికి భోజనానికివచ్చాడు వేణు. సుబ్బారావు తల్లి ప్రేమతో ఆహ్వానించింది. స్వయంగా దగ్గర కూర్చుని అన్నంతినిపించింది. భోజనం అయింది.

"ఇంక వెళతాను మాస్టారు. ఇంటి దగ్గర ఇద్దరు స్నేహితులు నాకోసం ఎదురూ చూస్తూ ఉంటారు అంటూ జేబుగడియారం తీసి టైముచూచుకుని వెంటనే బయలుదేరాడు

అప్పుడప్పుడు వేణుని తీసుకురమ్మని చెప్పింది సుబ్బారావు తల్లి, కాని సుబ్బారావు ఏమీ సమాధానం చెప్పలేదు,

ఒక రోజు సాయంకాలం, కనుచీకటి పడుతుండగా సుబ్బారావు ఆఫీసు నుంచి ఇంటికి వచ్చాడు. క్రింద్రిహాల్లో చీకట్లో కూర్చున్నారని గ్రహించాడు. ఎవరో కూర్చున్నట్లు సుబ్బారావుకు తెలియంపోతే తిన్నగా పైకి వెళ్ళిండేవాడే. కాని గుమ్మంలో అడుగు పెట్టగానే సెంటుజానన కొట్టింది.

"ఎవరా కూర్చుంది. అన్నాడు సుబ్బారావు

"నేనే! మాస్టారు" అన్నాడు వేణు.

"అరె! ఏమిచేపని? ఇక్కడకూర్చున్నావేం? ఎప్పుడొచ్చావు?"

"చాలాసేపయింది మాస్టారు. కాని మీరు ఆలస్యంగా వస్తారని తెలియదు."

హఠాత్తుగా ఈ సమయంగాని సమయంలో వేణురావటం ఒకవిధమైన సంతోషం కలిగించింది. పైకి వెళ్ళి దీపం వెలిగించి వేణుని ఒకగదిలో కూర్చోబెట్టాడు. అవి, ఇవి అడిగాక వేణుచదువుని గూర్చి కూడా ప్రశ్నించాడు కాని వేణు సమాధానంవల్ల ఇంక పైకి చదవటానికి ఇష్టంలేనట్టు తెలుసుకున్నాడు "అయితే నీప్రస్తావ్యం ఏమిటి" అన్నాడు సుబ్బారావు "ఏదైనాదూరదేశం వెళ్ళి అక్కడ చదవాలని వుంది" అన్నాడు వేణు. నాన్నగారికి చెప్పావా?

"చెప్పాను కాని బి. ఏ. కాందే ఎక్కడికి వెళ్ళటానికి వీల్లేదన్నారు. ఇక్కడ నాకు వుండాలని లేదు దిన్నిగురించే ఇవ్వాళ్ల ఇద్దరికి తిగారా అయింది కాని మాస్టారూ! అమ్మవుంటే ఇల్లా ఎప్పుడూ జరిగేది కాదండి!" అంటూంటే వేణు కళ్లు చెమ్మగిల్లాయి.

"పద నేనూ కూడా వచ్చి మాట్లాడుతాను ఏది బాగుంటే అదిచేద్దాం" అన్నాడు సుబ్బారావు"వద్దుమాస్టారూ! నేను అక్కడికి రాను"

కాని తండ్రితో చెప్పి లాడి వచ్చి తన ఇంట్లో వుండటం సుబ్బారావుకు ఏమీ బాగాలేదు కాని ఇంటికిచ్చిన వ్యక్తిని పొమ్మనటం మానవత్వానికే విరుద్ధం కోసం చల్లారాక వేణుని ఇంటికిపంపిద్దామని నిశ్చయించుకున్నాడు.

"భోజనంచేసి వచ్చావా వేణు?

"ఆకలిగాలేదండి. అందుకు భోజనం చెయ్యను"

సుబ్బారావు లోపలికి వెళ్లి తల్లితో చెప్పాడు వేణు కూడా వచ్చాడు భోజనం తయారు. చెయ్యమని వేణు వచ్చాడని తెలిసి సుబ్బారావుతల్లి చాలా సంతోషించింది. ఆఫీసు బట్టలు మార్చుకుని వచ్చాడు సుబ్బారావు

"వేణూ! నీబోటివాడు చెయ్యవలసిన పనికాదిది" అన్నాడు

"మీ ఇంట్లో వుండటం వీలులేకపోతే ఏ స్నేహితుని ఇంట్లోనైనా వుంటాను లెండి" అంటూ కోపంగా లేచాడు.

"అరె! ఎందుకంత గొందరగ! కొద్దిగా భోజనంచేసి పెడుదువుగాని లే!" వేణుకి కోపముచ్చింది. "ఒద్దు నేతినను" అంటూ చెయ్యి విదిలించుకుని మెట్లు దిగుతున్నాడు. ఇంతలో సుబ్బారావు తల్లి కాస్త కడుక్కోడానికి నీళ్లు తెచ్చింది.

"ఎక్కడికెడుతున్నావు కాబ్బూ?

"వెళ్ళమని చెప్పాడు వెళ్ళి పోతున్నాను" బుల్లగింది తల్లి భోజనం ముందు కూర్చోబెట్టింది. కోపంతో ఏమి తినలేరు ఇంతలోనే గుమ్మం ముందు బండి ఆగిన చప్పుడు అయింది ముందు వౌకలు వెనకాల జమీందారు దిగాడు బూట్లు చప్పుడు చేసుకుంటూ మెట్లెక్కి పైకివెళ్లారు. అండ్రిని చూడ్డం కోసమే వేణు తందింపకుండా నిలబడ్డాడు. సుబ్బారావు తల్లి లోపలికి వెళ్లింది కొడుకు దగ్గరగా వచ్చాడు. క్రోధంతో రగిలిపోయింది అయన హృదయం. సుబ్బారావుని చూస్తూ చెప్పాడు "ఇది వరకు నిమ్మ గురించి అందరూ చెప్పినమ్మలేదు. వేణుని. నీ చెప్పు చేతుల్లో పెట్టుకుని ఆడించామనుకుంటున్నావేమో! నీ ఆటలు జాదగరెంపాగవు తియని మాటలు చెప్పి నా కార్యాన్ని నీదగ్గర పెట్టుకుందామనుకుంటున్నావు కదా! నీ పేరు తరువాయి)

ఏ పగబూని అనేకవిధాలుగా దుష్ప్రచారం చేయించింది. నా మీద ఆఖరుకు నన్నుసస్పెండ్ చేయించాడు కూడా ప్రచారం చేయడంలో ఏమకంజవెయ్యలేదు. అప్పుడా విధంగా ప్రచారం గావించిన యీ పత్రికలే మళ్ళీ యివ్వడివిధంగా ప్రచారం చేస్తూన్నాయి! వీళ్ళు యితరుల తప్పులెన్ని ప్రకటించడంద్వారానే తమ జీవనోపాధిని పెంపొందించుకొంటున్నారు."

"ఆ! ఆలోచనకు నేనసేది ఏమంటే మనం మౌనంగా ఉండటమే శ్రేయస్కరం. బాళ్ళని గురివిందసెంజ లాంటి విమర్శలు మనం కొట్టు కెళ్ళామంటే ఆ వార్తాలతోటే బాళ్ళ పత్రికల పత్రులు ఎక్కువగా అమ్ముడుబోతాయి." మొత్తంమీద నేను శివాన్ని దాటాకు దిగకుండా ఆపాను.

శివం అందగాడు అతనిలోని అందం కంటే అతని చలకితనం నన్ను అధికంగా ఆకర్షించింది.

ఒ పర్యాయం. అంటే నేను మొదటిగా అతనిలో ప్రణయ ఘట్టంలో నటించె సందర్భంలో - సెట్టుమీదనే- అతని ఒళ్ళు ఒరిగిపోయి అతనిమోములోకి ప్రేమ-దృక్కులు విసరవలసిన అవసరం ఏర్పడింది.

ఇద్దరం యౌవనంలో ఉన్నవాళ్ళమే!

నేనొక ప్రసిద్ధ అభినేత ఒళ్ళో పడి ఉన్నందువల్ల హృదయస్పందన అధికం కాసాగింది. అతనికి తెలుసు-తనముందొక ప్రసిద్ధ నర్తకిప్రథమంగా నాయకురాలైందని. ఆలాంటి సందర్భాలల్లో మాలోమాకు ఆత్మాభిమానం పెల్లుబక్కడంసహజం

అతని వేడిహస్తాల్లో నల్గిపోతూన్న నేను చిలిపిగా ప్రేమదృక్కులు విసరడంతోనే ఉండలేకపోయాను. హఠాత్తుగా కొంచెం సైకిలేసి అతని మెడమీద కౌగలించుకొని తనివితీరా అతని అధరామృతాన్ని గ్రోలసాగాను-హాముందు కెమెరామ్యాన్, సౌండ్ రికార్డిస్ట్, దర్శకుడు ఉన్నారనేది గూడా విస్మరించి

--వెంటనే "కట్-కట్" అనిదర్శకుడు అరవడంతో మళ్ళీ యీ లోకంలో పడిపోయాం.

ఆ సందర్భంలో దర్శకుడిలా అన్నాడు-"అమ్మా లతాదేవీ! ఎంత రియాలిటీకి దగ్గరగాఉండాలనుకున్నా యింత ఘోరమటమ్మా! ఇదేనా మన దేశంలో ముద్దులు - పెట్టుగోడానికి సెన్సార్ వాళ్ళు అనుమతించడం లేదుగా!"

అతనలా చెప్తూంటే నాకు ఎక్కడ లేని సిగ్గు ఆవరించుకొని వచ్చేసింది, నిజంగా సెంట సిగ్గుపడిపి, ధైర్యంగా ప్రవర్తించాలా అనిపించింది. అప్పుడు నా మదిలో యీ విధంగా అనుకొన్నాను.-"ప్రతి నిర

# రైలుచార్జీలహెచ్చింపు కేవలం అర్థరహితం

:(O):

## లోకసభలో ప్రతిపక్షాల నిశితవిమర్శ; ఈ చర్యకిది అపను కాదని కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయం

న్యూఢిల్లీ. ఏప్రిల్ 21

వచ్చే జులై నెల 1వ తేదీనుంచి రైలు ప్రయాణపు సరుకు రవాణా చార్జీల హెచ్చింపు ప్రతిపాదన పట్ల నేడు లోక్‌సభ చర్చలో సూత్ర ప్రాయంగా తమ వ్యతిరేకించ నప్పటికీ ఆ చర్యకు ఇది అదను కాదని -కాంగ్రెస్ సభ్యులు. కేవలం అనవసరపు చర్య అని ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాలను ప్రకటించారు.

రైల్వే ఆదాయం ఒకవైపున పెంపొందుతూ ఉండటం, మరో వైపున మూడవ తరగతి ప్రయాణీకులకే మాత్రం సౌకర్యాలు మెరుగు కాక పోవటంతో ఈ చార్జీల హెచ్చింపు ఏ మాత్రం సమర్థనీయం కాదని ఇండిపెండెంట్ సభ్యుడు ఇందులాల్ యాగ్నిక్ ప్రభుత్వ ప్రతిపాదనను నిశితంగా విమర్శించారు.

చర్చను ప్రారంభించిన కమ్యూనిస్టు సభ్యుడు అరంధర్ నంబియార్ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రాణ్ అంతోనీ రైల్వే కార్మిక సంఘాలతో పన్ని హిత సంబంధం కల శ్రీ ప్రియ గుప్తతో హెచ్చింపును వ్యతిరేకించారు. రైల్వేల అభివృద్ధి అవసరాలకై సాధారణ రెవెన్యూనుంచి అప్పు గైకొనవచ్చునని శ్రీనంబియార్ సూచించారు.

రవాణా చార్జీల హెచ్చింపువలన దేశంలో ద్రవ్యోల్బణం ఇనుమడించ గలదని శ్రీ ఫ్రాంక్ అంథోనీ ఎగుమతుల అభివృద్ధికి ఆటంకం కాగలదని శ్రీ మాధుర్ అన్నారు

పరిశ్రమలలో బొగ్గుకొరత విషయం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ శ్రీ ఇందులాల్ యాగ్నిక్ ఉదాహరణ పూర్వకంగా వివరించారు. బొగ్గు రవాణాలో రైల్వేల వైవల్యం పై దర్యాప్తు జరిపి. దోషులను శిక్షించాలని శ్రీ యాగ్నిక్ సూచించారు

రైల్వేల నిర్వహణాధికారులో యోచనా పరులైన సిబ్బంది కొరవ పడటమే వస్తువు చిక్కులన్నిటికి కారణమని శ్రీ అజాద్ అన్నారు:

రైల్వేల నిర్వాహణ సామర్థ్యం పెంపుదలకు సిబ్బందిని నిర్వాహక వర్గం మధ్య సంబంధాలను మెరుగు పరచేందుకు సభ్యులు పెక్కు సూచనలు చేశారు.

రైల్వేల నిర్వాహణపై సమస్య విచారణ జరిపేందుకు ఒక సంఘాన్ని నియమించారు. శ్రీ మాధుర్ కోరారు మధ్యవర్తి సమాలో చనలలో పరిష్కారం సిబ్బంది కోర్కెలపై పరిష్కరించే నిమిత్తం శ్వాత మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్‌ను నియమించాలని శ్రీ గుప్త సూచించారు.


## గొప్ప బంగళ వేలము

రెండస్తుల బంగ్లా, నెం. 10-2-84 (పాత 98) రోడ్ నెం. 3 మారెడ్‌పల్లి సికింద్రాబాద్‌లో గల శ్రీ ఎ. ఎస్. వేణుగోపాల్ బంగ్లా. తేది 24-4-1962 12 గంటల నుండి సికింద్రాబాదు కోర్టు ఆవరణలో, కోర్టు నాజర్ వే కోర్టువారి ఆదేశానుసారము, వేలము చేయబడును. కోర్టు కిమ్మతు రూ 40,000 వివరము లకు మేనేజర్ జి. ఇ. సి కింగ్స్ వే. సికింద్రాబాదును చూడండి.

మద్రాసులో ఉన్నప్పుడు

GUPTAS' AJANTA HOTEL

గుప్తాస్ అజంతా

32, కాయపేట హైరోడ్

* ఎయిర్ కండిషన్ వసతి
* స్వంత ఇంట్లో ఉన్నట్లుంటుంది

ఫోన్: 84491 (5 లైన్లు)

KRC/GR-3

# కిలోల లోనే కొనండి




దేశమంతటా
మెట్రిక్ తూనికలను
విరివిగా
వాడితీరాలి

న్యాయముగాను
త్వరితముగాను
బేరసారాలు జరగడానికి
ఇండు పరిమాణాలలోనే.

ఉదాహరణకి:
1 కిలోగ్రాం
500 గ్రాములు
200 గ్రాములు . లెక్కని కొనండి

1 కిలోగ్రాం = 86 తులాలు

1 రేపు (= 80 తులాలు) 1 రూపాయికి అమ్ముతూవుంటే, 1 కిలో 1 రూ. 7 ఏయాపైసలకు అమ్మాలి

భారత ప్రభుత్వమువారిచే జారీచేయబడినది.

DA 62/2


## అంతర్జాతీయ సమస్యలపట్ల దృక్పథంలో సామ్యం

చర్చల అనంతరం యుగస్లావ్, రష్యా విదేశాంగ మంత్రుల ప్రకటన

బెల్గ్రేడ్. ఏప్రిల్ 21

యుగస్లావియా ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఐదురోజులుగా చర్చలు జరిపి నేడక్కడినుంచి మాస్కోకు తిరిగి వెడుతూ తాముజరిపిన చర్చలు ప్రయోజకరం లక్షుద్ధితో కూడినవని ఆయన అభివర్ణించారు.

నాలుగేండ్ల కాలంలో యుగస్లావియాకు వచ్చిన ప్రథమ సోవియట్ అగ్రనాయకుడు రష్యా విదేశాంగ మంత్రి అండ్రీగ్రోమికో ఈ చర్చలు ఉభయదేశాల మైత్రిని పెంపొందించటానికి దోహదమివ్వగలవని అన్నారు.

### సంయుక్త ప్రకటన

రష్యా యుగస్లావియా విదేశాంగ మంత్రులు సుహృద్భావ పూరితవాతావరణంలో అరమరికలు లేక సమగ్రంగా ఒకరి అభిప్రాయాల నొకరు తెలియచెప్పుకొన్నారనీ, అంతర్జాతీయ సమస్యలపై తమదృక్పథాలలో సామ్యాన్ని వారు దృఢపరచుకొన్నారనీ నేడువెలువడిన సంయుక్త ప్రకటన పేర్కొన్నది చర్చల సరళిపట్ల యుగస్లావియా అధికార వర్గాలు సంతృప్తిని, ఉభయ దేశాల కమ్యూనిస్టుపార్టీలమధ్య అభిప్రాయ భేదాలున్నప్పటికీ సంబంధాలు మెరుగు కాగలవని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## రేగడిగ్రామం పరశురామ ప్రీతి

మంటలలో ఒక వృద్ధురాలిమరణం 72 వేల రూపాయల ఆస్తి నష్టం

హైదరాబాద్. ఏప్రిల్ 21

ఈ నెల 15 వ తేదీనాడు శ్రీకాకుళం జిల్లా పెంటపాడు తాలూకా రేగడ గ్రామం యావత్తు అగ్నికి ఆహుతి అనట్లు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గౌరమ్మ అను 88 సంవత్సరాల వృద్ధస్త్రీ కూడా మంటలలో కలిసి మరణించిందని వదంతి 72 వేల రూపాయిల ఆస్తి నష్టమైందని తెలుస్తున్నది.

సమాచారం అందగానే పోలీసులు ఆ ప్రాంతానికి హుటాహుటిగా వెళ్లారు. ఈ సంఘటనకు దుండగులు కారణమని భావిస్తున్నట్లు తెలుస్తున్నది. (ఏ. ఎస్. ఎస్.)

## పంజాబులో నిర్బంధ భీమా పద్ధతి

పరిహద్దు ప్రాంతంలో ప్రవేశ పెట్టనున్నట్లు కైరోన్ వెలడి

జలంధర్. ఏప్రిల్ 21

పరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో ఒకవిధమైన ఆత్మవిశ్వాసాన్ని, భద్రతా భావాన్ని కలిగించేనిమిత్తం నిర్బంధ భీమా పద్ధతిని ప్రవేశపెట్ట బడనున్నది ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ప్రతాపసింగ్ కైరన్ తెలియజేస్తూ పరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు ఒకవిధంగా ప్రత్యేకమైన పరిస్థితుల్లో పనిచేస్తూ రావడమే యిలా చెయ్యడానికి కారణమైందని అన్నాడు. యీభీమా పద్ధతి పంటలు. పశుసంపదకుకూడా సంబంధించి ఉంటుంది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

కొచిన్‌లో నిర్మాణం కానున్న రెండవ నౌకా కేంద్ర ఆర్థిక పరిస్థితులను పరిశీలించుటకు గాను ప్రభుత్వం త్వరలోనే సాంకేతిక సలహా దారులకు నియమించాలని సంకల్పిస్తున్నట్లు కేంద్ర ట్రాన్స్‌పోర్ట్ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజ్ బహద్దూర్ నేడు లోకసభకు తెలియ జేశారు.

# ఉపస్పీకర్‌గా శ్రీ జైపాల్ సింగ్ పేరు ప్రతిపాదన

:(O):

## ప్రతిపక్షాలచే లోక్‌సభకు మూడు తీర్మానాల సమర్పణ

న్యూఢిల్లీ. ఏప్రిల్ 21

లోక్‌సభ డిప్యూటీ స్పీకరుగా శ్రీ జైపాల్ సింగ్‌ను ఎన్నుకోవాలని ప్రతి పక్ష వర్గాల సభ్యులు సభకు నేడు తీర్మానాలు సమర్పించారు డిప్యూటీ స్పీకరు ఎన్నిక ఈ నెల 28న జరుగనున్నది.

రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్మన్ శ్రీ యస్. వి. కృష్ణమూర్తిరావు ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. డిప్యూటీ స్పీకరుగా శ్రీ యస్.వి. కృష్ణమూర్తి రావును ఎన్నుకోవాలని కోరుతూ డాక్టరు రామ్ సుభాగ్ సింగ్ ఒక తీర్మానాన్ని సమర్పించారు. రక్షణ శాఖలో స్టేట్ శ్రీ కె. రఘురామయ్య ఈ తీర్మానాన్ని బలపరచారు.

డిప్యూటీ స్పీకరు ఎన్నిక పోటీ లేకుండా జరగాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్, ఇతర కాంగ్రెస్ సభ్యులు ఒకవైపున, కమ్యూనిస్టు సభ్యులు మరో వైపున జరిపిన సంప్రదింపులు విఫలమైనాయి

శ్రీ జైపాల్ సింగ్ పేరును మూడు తీర్మానాలలో ప్రతిపాదించారు. మొదటి తీర్మానంలో శ్రీ జైపాల్ సింగ్ పేరును శ్రీ ఫ్రాంక్ ఎంథోని ప్రతిపాదించగా శ్రీ యల్. యం. సింఘ్వి బలపరచారు.

రెండవ తీర్మానంలో శ్రీ యస్. యస్. త్రివేది (పి. యస్. పి) ప్రతిపాదించగా శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి (ఫార్వర్డ్ బ్లాక్) బలపరచారు.

మూడవ తీర్మానంలో శ్రీ జైపాల్ సింగ్ పేరును శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రతిపాదించగా శ్రీ వాసుదేవ నాయర్ బలపరిచారు. మూడవ తీర్మానాన్ని ప్రతిపాదించిన వారు బలపరచిన వారూ ఉభయులుకమ్యూనిస్టు సభ్యులే.

## పారిశ్రామిక రంగంలో ఐర్లాండ్ అభివృద్ధి

డబ్లిన్ ఏప్రిల్ 21

ఒక ఇటలీ మినహాయిస్తే ఐరోపాలోని యే యితర దేశంకన్నా కూడా జాస్తిగా ఐర్లాండ్ పారిశ్రామిక ప్రగతిని సాధించిందని ఐర్లాండ్ యొక్క 'ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ' వారు అంటున్నారు. పారిశ్రామిక ఉత్పత్తిదృష్ట్యా 1961వ సంవత్సరంలో అంతకు 9శాతం పెరుగుదలను సూచిస్తున్నాయి. దేశం యొక్క గ్రాస్ నేషనల్ ప్రొడక్టు పా 662,000,000ల నుంచి పా. 704,000 000లకు పెరిగింది. ఈ పెరుగుదల చాలావరకూ ధరల్లో మార్పులవల్ల అయినప్పటికీ ప్రభుత్వం వారి పారిశ్రామిక కార్యక్రమం అభ్యుదయ పంథాలో నడవడం కూడా ఒక కారణంగా పై అథారిటీవారు గుర్తిస్తున్నారు గత ఆరేండ్లలో బ్రిటన్ నుంచి మరికొన్ని యితర దేశాలనుంచీ 130 కొత్తపరిశ్రమలు (అంతకన్నా జాస్తిగా) యీ రిపబ్లిక్‌లో స్థాపించబడ్డాయి.

## సముద్రాల గ్రామంలో 'పొదుపు దినం'

వరంగల్లు, ఏప్రిల్ 21

జనగాంసమితి బ్లాకుకు చెందిన సముద్రాల పొదుపు గ్రామంలో పొదుపుదినం మార్చి నెల ఆఖరువారంలో జరుపబడింది. సభకు శ్రీ ఇ. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో చిన్న మొత్తాల పొదుపుకే వందరూపాయలు అప్పటికప్పుడే వసూలయ్యాయి. పొదుపు ఉద్యమాల వసూళ్లకై అయిదువందల హుండీపెట్టెలు గ్రామంలోని కుటుంబాలకు సమితి వారిచే అందచేయ బడ్డాయి.

## ఇంగ్లండ్‌లోకెల్ల అందమైన గ్రామం

లండన్ ఏప్రిల్ 21

విల్ట్‌షైర్ లోని కాట్స్‌వోల్డ్ హిల్స్ ప్రాంతంలో ఉండే క్యాజిల్ కూంబ్ అనే (ఇది పశ్చిమ ఇంగ్లండ్ లో ఉంది) ఇంగ్లండ్‌లోకెల్ల చాలా అందమైన గ్రామంగా ఎన్నికైంది ట్రావెల్ అండ్ హాలిడేస్ అసోసియేషన్ వారు జరిపిన ఎన్నికల్లో దీనితరవాత స్థానాన్నాక్రమించుకున్న మిట్టన్ అల్టర్నేకన్నా ఆ గ్రామం 50 శాతానికి జాస్తిగా ఓట్లు సంపాదించుకున్నది క్యాజిల్ కూంబ్ సున్నపురాతిలో కట్టబడింది అక్కడి 2800 మంది జనులు నివసిస్తున్నారు అక్కడ ఉండే 50 భవనాలు చాలావు 500ల సంవత్సరాల నాటివి ఇక్కడి మధ్య యుగానికి చెందిన ఒక చర్చి ఉంది. క్యాజిల్ కూంబ్‌కు వచ్చిన చిక్కంతా రవాణా సౌకర్యాలు లేకపోవడమే

## జపాన్ నిర్మించే నూనెశుద్ధికేంద్రానికి బ్రిటన్ సహాయం

లండన్. ఏప్రిల్ 21

జపాన్‌లోని కయ్యమ నూనెకంపెనీవారు త్రొత్తగా ఒక నూనెశుద్ధి కేంద్రాన్ని నిర్మించేందుకని బ్రిటిష్ పెట్రోలియంకంపెనీ వారు కొంతదానాన్ని ఋణంగా యివ్వనున్నారు. బ్రిటన్ నుంచి క్రూడ్ ఆయిల్ ఆశంపెనీ కొనాలనే ఒక ఒప్పందాన్ని అనుసరించే యీ ఋణం యివ్వబడుతున్నది.

## గణతంత్ర పరిషత్తు మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

కటక్. ఏప్రిల్ 21

గణతంత్ర ఇక్కడజరిగిన ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీసమావేశంలో పరిస్థా వ్యతంత్రపార్టీ మాజీనాయకుడు డా॥ రాంప్రసాద్ మిశ్రాను పార్టీలో చేర్చుకొన్నారు.

గణతంత్ర పార్టీనాయకుడుగా ఉన్న డా॥మిశ్రా, గతవారం గణతంత్ర పార్టీ స్వతంత్రపార్టీలో సంలీనం కొనటంతో తనపదవికి రాజీనామాఇచ్చారు.

గణతంత్ర పార్టీ అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికై ఆతరువాతను పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన శ్రీమతి సజా కుమారి దేవినికూడా కాంగ్రెసు పార్టీలో చేర్చుకున్నారు.

గణతంత్రపార్టీ సభ్యులై వుండి ఆ పార్టీ స్వతంత్రపార్టీలో కలిసినప్పుడు తమ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి ప్రజాస్వామ్య పోషకిస్టు సమాజస్థాపనలో కాంగ్రెసు ఆసయాలు ధ్యేయాలపై విశ్వాసం ఉన్న సభ్యులను కాంగ్రెసులో చేర్చుకొనే అధికారాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునకు శాసన సభ కాంగ్రెసు పార్టీనాయకునకు ఇస్తూ సమావేశం ఒకతీర్మానాన్ని ఆమోదించింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ విజయానంద్ పట్నాయక్ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాసన సభలో బయట ఉన్న అనేక మంది స్వతంత్రపార్టీ నాయకులు తమను కాంగ్రెస్‌లో చేర్చుకొంటామనే హామీ యిస్తే స్వతంత్ర పార్టీనుండి వైదొలగటానికి సిద్ధంగా ఉన్నారని తెలియ జేశారు.

రాష్ట్రంలో జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయటానికి టిక్కెట్లు దొరక నందున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఓడించి శాసన సభకు ఎన్నికైనముగ్గురు స్వతంత్ర సభ్యులను గురించి కూడా కార్యవర్గం చర్చించింది. కాని ఏ నిర్ణయమూ తీసుకొనలేదు. ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేక చర్యలలో పాల్గొన్న వారిని పంక్తి నుండి తొలగించటం తధ్యమని. వారిపై తగు చర్యకు తీసుకునేందుకు ఎ. ఐ. సి సి. కిసిపారసు చేయబడుతుందని కూడా పట్నాయక్ పత్రికల వారికి తెలియ జేశారు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాను రాజీనామా యివ్వనున్నట్లు ఆ పదవికి తిరిగి వచ్చే సమావేశంలో ఎన్నికలు జరుగ గలవని కూడా పట్నాయక్ తెలియ జేశారు.

కాంగ్రెసు మహా సభలు ఒరిస్సాలో జరుపాలని పంపిన ఆహ్వానాన్ని అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆమోదించిందనీ ఈ సమావేశాలు పూరీలో జరగగలవనీ తెలుస్తున్నది.

## భోజరెడ్డిని బలపరచడానికి నిర్ణయం.

హైదరాబాదు ఏప్రిల్ 21

హైదరాబాదు జిల్లా పరిషత్ కు చైర్మనుగా శ్రీ మామిడి భోజరెడ్డినే ఎన్నుకునేందుకు అందరూ సహకరించ వలసిందని మంత్రి డా॥ యం ఎస్ లక్ష్మీ నరసయ్య ఏర్పాటు చేసిన జంట నగరాల శాసన సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడమైంది

హైదరాబాదుజిల్లా కాంగ్రెసు కమిటీ వారు యీ నెల 11వ తేదీ సమావేశంలో చేసిన తీర్మానాన్ని పురస్కరించుకుని పైసభ జరిగింది.

## రష్యాలో కొత్త మంత్రివర్గం

మాస్కో. ఏప్రిల్ 21

సోమవారంనాడు యిక్కడ జరుగనున్న సుప్రీం సోవియెట్ రష్యా పార్లమెంటు సమావేశంలో ప్రధాని క్రుశ్చేవ్ నూతన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు.

సమావేశం ఈ నెల 10 వ తేదీన జరుగుతుందని మొదట ప్రకటించ బడినప్పటికీ ఈ నెల 23 వ తేదీన జరుగుతున్న ఈ మార్పుకు కారణాలేమీ తెలియ వరచ బడలేదు

క్రుశ్చేవ్ మంత్రిమండలిలో తీవ్ర మార్పులేమి ఉండక పోవచ్చునని యిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

ఆహారకొరతను కలిగించే విషయ మల్లాయకో చెరినాపూరిట్ సేవాభివృద్ధిని గురించే ఇతడు ఇటీవల జరిగే ఎన్నికలలో పోటీ చేయనప్పటికీ ఇప్పటి వరకూ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి పదవిలోనే ఉన్నారు ఈ సమావేశాలు మూడునాళ్లు రోజులు జరుగగలవని తెలుస్తున్నది.

## కాకినాడ పట్టణంలో రామాలయసముదరణ

కాకినాడ, ఏప్రిల్ 21

కాకినాడ పాలిపేట యిమ్మంది వారి వీధిలోని శ్రీ రామాలయం చిరకాలం నుండి జీర్ణస్థితిలో ఉన్నందున, స్థానిక మునిసిపల్ కౌన్సిలర్, శ్రీ కృష్ణా ప్రింటింగ్ పెన్ యజమాని యైన శ్రీ కోటివల్లి సత్యనారాయణరావు తమ జనసేవ జనకులైన కీ॥ శే॥ పల్లమాంజా కనకంగారు స్మృతిచిహ్నముగ ఆలయ సముద్ధరణ గావించి యున్నారు.

శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవ శుభసమయంలో, భక్తుల సందర్శనార్థం దేవాలయ ప్రవేశ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భమందు జరిగిన సభకు "ధర్మభూషణ" శ్రీపర్షిబండారుతమ్మయ్య అధ్యక్షత వహించారు. మ్యునిసిపల్ చైర్మన్ శ్రీ సుంకర అప్పారావు ప్రారంభోత్సవం నేశారు. వేలుపురు భక్తులు శ్రీ సత్యనారాయణరావు ధార్మిక, స్వభావాన్ని ప్రస్తుతిస్తు ప్రసంగించారు. కళ్యాణ మహోత్సవంనాటి కార్యక్రమం, శ్రీ కోటివల్లి సత్యనారాయణరావు వారి సతీమణి శ్రీమతి శాంతమ్మ ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామనవమి మొదలు నేటివరకూ సంకీర్తనాది వారి కళా కాలక్షేపం సంగీతకచ్చేరి. భజనలు నిత్యపూజాక్రమం యదావిధిగా ఏర్పాటు గావింపబడినవి. వేనకువేలు భక్తులు సీతారాముల వారిని సందర్శించి స్వామి వారల తీర్థప్రసాదములను స్వీకరించి తరించిరి.

దేవాలయ సముద్ధరణోత్సవములు చివరిరోజున బీదలకు అన్నదానము కూడా ఏర్పాటయింది.

## సిద్దిపేట బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

సిద్దిపేట ఏప్రిల్ 21

సిద్దిపేట న్యాయవాదుల సంఘం ఈ నెల 12 వ తేదీ జిల్లా మునిసిఫ్ కోర్టులో జరిపిన సమావేశంలో కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు మహబూబ్ అలీ (అధ్యక్షుడు) వి. నరసింగరావు (ఉపాధ్యక్షుడు) కె. నాగభూషణం కార్యదర్శి), వి. విశ్వనాథం (సంయుక్త కార్యదర్శి). బ్రహ్మారెడ్డి (కోశాధికారి)

[ స్వ. వి. ]

## విశ్వేశ్వరయ్య మృతికి పొన్నూరులో సంతాపసభ

పొన్నూరు. ఏప్రిల్ 21

భారతరత్న, డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి నిర్యాణమునకు తమ గాఢసంతాపమును తెలియజేస్తూ, పొన్నూరు విజ్ఞాన సమితివారు ఒక తీర్మానం చేశారు. సభకు సమితి అధ్యక్షులు శ్రీ కొత్తమాసు కృష్ణారావు గారు అధ్యక్షత వహించారు

సమితి కార్యదర్శి శ్రీ పులిగొండ మురళీధరగుప్త, సారస్వత కార్యదర్శి శ్రీ పి వి ఆర్. అప్పారావు శ్రీ గుంటూరు రాజారావులు శ్రీ విశ్వేశ్వరయ్య గారి బహుముఖ ప్రజ్ఞావిశేషములను గురించి ముచ్చటించారు. అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు (స్వ. వి.)

## మంత్రుల పర్యటనలు

పరిశ్రమలశాఖమంత్రి డాక్టర్ ఎం ఎస్. లక్ష్మీనరసయ్య మే 1వ తేదీ ఉ 7 గంటలకు అల్వాల్ నుంచి విజయవాడకు బైలుదేరుతారు ఆయన తిరుపతి తిరుమల్లై, ఒంగోలు ఏలూరులలో పర్యటించి మే 6వ తేదీ రాత్రి 10 గంటలకు అల్వాల్ చేరుకుంటారు.

న్యాయ, సమాచార శాఖల మంత్రి శ్రీ సి వి. నరసింహారావు ఏప్రిల్ 23వ తేదీ ఉ 8 గంటలకు కరీంనగర్ బైలుదేరుతారు ఆయన కమల్ పూర్, జగిత్యాల, హుజూరాబాద్‌లలో పర్యటించి 24వ. తేదీ ఉదయం 10-30 గంటలకు హైదరాబాదుకు వస్తారు.

నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎన్. సి సుబ్బారెడ్డి మద్రాసు తిరుమల్లై బెల్లూరుసకు వెళ్ళి ఏప్రిల్ 25వ తేదీ సా. 6-05 గంటలకు హైదరాబాద్ వస్తారు.

చిత్రపరిచయం

## బాబూ మూవీస్ వారి 'మంచి మనసులు'

## మానవభ్యున్నతి ప్రధాన ధర్మం

(1 వ పేజీ తరువాయి)

ఈ తరుణంలో ఉన్నతధ్యేయలు సాధించవలసిన పిల్లలో మానవ జాతిపై మమతను పెంపొందించే చిత్రాలను నిర్మించాలనీ పిల్లల చిత్రాలు చాలా పవిత్రతతోనూ ఉండాలని పేర్కొన్నారు

ప్రాంతీయ భాషలలో కొన్నిటికి ప్రాధాన్యం లేకున్నప్పటికీ ముమ్మందు ఆంధ్ర తీరగలదన్న ఆశాభావాన్ని ఉపరాష్ట్రపతి వ్యక్తం చేశారు.

బహు విధానాలుగా అంతర్జాతీయ పోటీలలోకూడా భారత చలనచిత్రాలు ఆవలగినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు రాష్ట్రపతి సుర్ణ పవతకం 20 వేల రూపాయల నగదు బహుమానం వెంకటాద్రి "భగినీ" నివేదికకు లభించాయి. తమిళ చిత్రం "పావమన్నిప్పు" అఖిలభారత మెరిట్ సర్టిఫికెట్‌ను పదివేల రూపాయిల నగదు బహుమానాన్ని పొందింది.

మరాఠీ చిత్రం "ప్రాపంచ్" కు కూడా మెరిట్ సర్టిఫికెట్ లభించింది.

పిల్లల చిత్రాలలో "హాట్టూగల్ విజె" హిందీ చిత్రానికి ప్రధాని సువర్ణపతకం 20 వేల రూపాయల నగదు బహుమతి లభించాయి. మరి రెండు బాలల హిందీ చిత్రాలు "సావిత్రి" "నన్నే ము న్నే సిళారే" అఖిల భారత మెరిట్ సర్టిఫికెట్లను గెలుచుకొన్నాయి.

వార్తా చిత్రాలలో రాష్ట్రపతి సువర్ణ పతకం, నిర్మాతకు 4 వేల రూపాయల నగదుబహుమతి ఆంగ్లచిత్రం "రవీంద్రనాథ్ టాగూరుకు" మెరిట్ సర్టిఫికెట్లు. "అవర్ పిరర్డ్ ప్రెండ్స్" "రోమేన్స్ ఆఫ్ ది ఇండియన్ శాయిన్" అను ఆంగ్లచిత్రాలకు లభించాయి.

"సిట్రస్ కల్టివేషన్" అను విద్యా విషయిక చిత్రానికి రాష్ట్రపతి సువర్ణ

తొలి ప్రయత్నంలోనే విజయం పొందటం అనేది అరుదైన విషయం. మాతృసంగా చలన చిత్ర రంగంలో ప్రవేశించిన బాబూ మూవీస్ వారి తొలి కానుక 'మంచిమనసులు" ప్రఖ్యాత దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు గారికి సర్వాంగ సుందరంగా రూపొందించబడినది. ఈ చిత్రం ఆంధ్రదేశం అంతటను. రాయలసీమలోను ఈ నెల 11 వ తేదీన విడుదలై విజయభేరి మ్రోగించుచున్నది.

ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్టైన శ్రీ ఫిలింస్ వారు హైదరాబాదు కమలా టాకీసులోను సికిందరాబాదు కాశేశ్వర్ టాకీస్ స్క్రీను. వరంగల్, నిజామాబాద్ నగరాలలోను ఈ నెల 27 వ తేదీ భారీ ఎత్తున విడుదల చేయడానికి సర్వసన్నాహాలు పూర్తి కావిస్తున్నారు.

తమిళంలో శ్రీ ఆదుర్తి దర్శకత్వంతో నిర్మింపబడి. తమిళ దేశంలో అనేక నగరాలలో. శతదినోత్సవాలు జరుపుకొని రాష్ట్రపతి బహుమతి పొందిన "కుమదం" అనే చిత్రం ఆధారంగా నిర్మింపబడిన విషయము పాఠకులకు విదితమే. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, జానకి. యస్.వి. రంగారావు గుమ్మడి, సూర్యకాంతం నాగభూషణం, రమణారెడ్డి జానకి అనే నూతన నటి మొదలైన పాల్గొన్నారు ఫిబ్రవరి, మార్చి నెలలో హంపి. శిథిలాశ్చర్యాలలో తీయబడిన అవుట్ డోర్ దృశ్యాలు కన్నుల పండువుగా ఉన్నది.

పతకం 4 వేల రూపాయిల నగదు బహుమతి.

ఆంగ్లచిత్రం "శాయిర్ వర్కర్" హిందీచిత్రం "ఆహ్వాన్" కు మెరిట్ సర్టిఫికెట్లు లభించాయి. వీటితో పాటు హిందీ. మరాఠీ, గుజరాతీ. బెంగాలీ ఒరియా, అస్సామీ, ఏమిల్. తెలుగు కన్నడ. మలయాళ భాషలలో నిర్మింపబడిన చిత్రాలకు ప్రాంతీయఅవార్డులు కూడా యివ్వబడ్డాయి.

# హృదయాలను కదల్చకలిగిందే నిజమైన కళ

:(O):

## రాష్ట్ర కళాకారుల సమావేశంలో శ్రీ పి.వి.జి. రాజు అభిభాషణ

హైదరాబాదు. ఏప్రిల్ 21

ప్రేక్షకులకు హృదయ తంత్రులను మీటి. వారిలో రూపకల్పనకు సహాయ పడుటద్వారా పూర్తి తాదాత్మ్యతను పొందగలిగేటట్టు చేయటమే కళల నిజమైన ప్రయోజకత్వమని ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడెమీ ఆధ్వరంలో నేడిక్కడ జరిగిన రాష్ట్రకళాకారుల సమావేశానికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో విద్యాశాఖ మంత్రి శ్రీ పి వి జంజు అభిభాషించారు

అట్టి ఉన్నత ఆశయాలతో నే సాంస్కృతిక సంఘాలు పనిచేయాలని కూడా శ్రీ రాజు సలహా యిచ్చారు.

సమావేశానికి పలువురు కళాకారులు విమర్శకులు హాజరైనారు అకాడెమీ అధ్యక్షుడు నూకల సరోత్తమరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

దేశంలో లలితకళల అభివృద్ధికి ఈలాంటి సమావేశాలు ప్రధానపాత్ర వహించాలనీ, ఇట్టి సభలద్వారా వివిధ కళాకారులమధ్య పరస్పర సంబంధాలు నెలకొనడమేకాక, కళాహృదయాన్ని పెంపొందింపచేయుటకు సాధ్యమవుతుందనికూడా శ్రీ రాజు వివరించారు

సారస్వతము సంగీతం కళలకుమూడు అకాడెమీలనుసాపించుటద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆ రంగాలలో కృషిచేసే కళాకారులకు తమ కళాభివృద్ధికి ఒక సాధనాన్ని చూపెట్టిందనీ, ఆ సాధనాన్ని ఉపయోగించి నత్ఫలితాలుసూచించాలనీ సాధించే బాధ్యత కళాకారులమీద ఉందని మంత్రి పేర్కొన్నారు

ఆరిక సహాయం యితరవిధానాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిగి స్తుందని కూడా ఆయన చెప్పారు.

ఈ మూడు అకాడెమీల కార్యాలయాలు, ఉమ్మడి గ్రంథాలయం ఆర్టు గ్యాలరీ, సమావేశమందిరం మొదలగు వాటి స్థాపనకు భవనం నిర్మించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధపరచిందని శ్రీ రాజు తెలియజేశారు.

కేంద్ర లలితకళా అకాడెమి, అధ్యక్షుడు గుజరాత్ గవర్నర్ అయిన శ్రీ మొహిదీనవాజ్ జంగ్ ఈ సందర్భంలో మాట్లాడుతూ చిత్రకారులు తమ కళా ఖండాలను విక్రయించడానికి ఒక చోటి నుంచ

## ఆకాశవాణి

సోమవారం

**23-4-62**

### హైదరాబాద్ -ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 బెంగాలీలో ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 ఆర్. రాధ. ఆర్. నాగలక్ష్మి 1-30 విశ్వవిద్యాలయాలకు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కదంబ కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 ఉర్దూలో కార్యక్రమము 7-30 మారెళ్ళ కేశవరావు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 ఉర్దూలో వార్తలు 8-30 కాంచనమాల 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ -బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 ఆర్. రాధ. ఆర్. నాగలక్ష్మి 2-20 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ వలె 9-15 లలిత సంగీత. 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-50 సుప్రభాతం 6-35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 హైదరాబాద్ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఎ. జగన్నాథన్ 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత కచేరీ (హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లము వార్తలు 9-15 ఎ. జగన్నాథన్ 9-30 కాంచనమాల (హైదరాబాద్ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## వ్యాపారసరళి

కొత్తూరు నీతయ్య గుప్త

ఫోన్ : 4255

### 100 కిలోగ్రాముల తూకం

శనివారం 21-4-1962

| | | |
|---|---|---|
| సన్నబియ్యం పా: | 75-00 | 95-00 |
| సన్నబియ్యం కొ: | 62-00 | 75-00 |
| ముతక బి: | 52-00 | 55-00 |
| అక్కుళ్ళు | 57-00 | 60-00 |
| 19 నెం. బి. | 57-00 | 60-00 |
| గొట్టె | 50-00 | 51-00 |
| 24 నెం. బి: | 64-00 | 67-00 |
| యం కె కె. బి: | 63-00 | 64-00 |
| కుసుమ బి: | 59-00 | 60-00 |
| డి. భో. | 61-00 | 62-00 |
| కె. 12. | 60-00 | 61-00 |
| తెల్ల జొన్నలు | 44-00 | 46 — |
| చట్టీ .. | 37-00 | 38-00 |
| పచ్చ .. | 35-00 | 37-50 |
| పసుపు | 145-00 | 148-00 |
| ఎర్ర కందులు | 36-00 | 40-00 |
| పెద్ద కందులు | 42-00 | 45-00 |
| పెసలు | 46-00 | 52-00 |
| మినుములు | 65-00 | 72-00 |
| శెనగలు | 43-50 | 44-00 |
| ఉలవలు | 26-75 | 27-00 |
| బెల్లం | 37-00 | 47-00 |
| మిర్చి | 115-00 | 215-00 |
| చింతపండు | 55-00 | 95-00 |
| ఉల్లిగడ్డ | 9-00 | 13-00 |
| గోధుమలు | 55-00 | 63-00 |
| ఎఱ్ఱ గోధుమలు | 48-00 | 50-00 |
| గొట్టె గోధుమలు | 52-00 | 55-00 |
| కుసుమలు | 49-00 | 51-00 |
| మువ్వులు | 115-00 | 130-00 |
| పలుకు | 75-00 | 80-00 |
| పెద్ద ఇలాచీ | 103-00 | 105-00 |
| అముదాలు | 62-00 | 63-50 |
| పత్తి గింజలు | 33-00 | 37-50 |
| నూనె 10 కి: గ్రా | 18-50 | — |
| పెద్ద కందిపప్పు | 58-00 | 60-00 |
| చిన్న కందిపప్పు | 50-00 | 53-00 |
| మినప పప్పు | 90-00 | 94-00 |
| పెసర పప్పు | 68-00 | 70-00 |
| శెనగ పప్పు | 50-00 | 54-00 |
| పిరి శెనగ పప్పు | 56-00 | 57-00 |
| లంక పప్పు కొ: | 43-00 | 44-00 |
| ధనియాలు కొ: | 57-00 | 62-00 |
| ఇలాచికాయ | 63-00 | |

### దెబ్బడి భూమయ్య నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు

సికందరాబాద్

ఫోన్ : 5260

| | |
|---|---|
| తేజా బంగారు | 122-70 |
| ఫైన్ మార్కు బిళ్లలు | 122-25 |
| వెండి కిలో | 224 00 |
| " 10 గ్రాములు | 2-26 |
| సవరన్ | 95-00 |

### శ్రీ పట్టాభిరామన్ బొంబాయి ప్రయాణం

హైదరాబాదు ఏప్రిల్ 21

"ఆంధ్రభూమి" పత్రిక యజమానులలో ఒకరు. "డక్కన్ క్రానికల్" మేనేజింగు ఎడిటరు అయిన శ్రీ కె.ఆర్. పట్టాభిరామన్ బొంబాయిలో జరుగు ఇండియన్ ఈస్టర్ న్యూస్ పేపరు సొసైటీ మరియు, ఇండియా అడ్వర్టైజింగు ఏజన్సీల జాయింటు సమావేశ కార్యవర్గ సభకు హాజరవడానికి రేపు బొంబాయి వెడతారు.

---

హైదరాబాద్, ఏప్రిల్ 21

షేక్ ఇమాం అనే అతను బిహీరు భాగంలో ఒక సైనికులు, గోల్కొండ ప్రాంతంలో బట్టలు, పాత్రలు దొంగిలించాడనే నేరంకింద మూడవసిటీ మేజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు ఆ దొంగకు మొత్తం అయిదు నెలల కఠిన శిక్ష విధించారు.

## భరత భూమిని ధన్యం చేసిన వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి

(3వ పేజీ తరువాయి)

లుగా వ్యాపారం చేసు కుంటామని ఆవాటి రాజులను ప్రాధేయపడి 21 చ॥ మైళ్ళ భూమిని ఆక్రమించారు. కాని చేదో యావత్ భారత దేశానికి వారసులయ్యారు.

పైనందినక జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కొవలసి ఉంటుంది. సమస్యలన్నీ దిగ్రమింగి కాలానికి ధైర్యంగా, ఎదురీత ఈదే వారికి ఏవాటికైనా గమ్య స్థానాన్ని చేరగలరు. ఏ ఒక్క బాధకు మనం ఆహుతికాకుండా వాటి నన్నింటిని జీర్ణించుకుంటూ ముందుకు నడవాలి. లక్ష్మీబాయి యొక్క ఆదర్శం అదే నేడు ఈ రీతిగా ప్రజ్వలించ గలిగిన సమస్యలను దిగమ్రింగ గలిగింది. నిరంతరంగా సంభవించె సమస్యలన్నీ దాటే ప్రయత్నమేగాని.-విశేషంగా కూర్చుంటే సమస్యలను ఎదుర్కొన లేమని ఆమె మనస్సు ఎల్ల వేళలా వేధిస్తూ ఉంటుంది.

రెండు సంవత్సరాలు ప్రశాంతంగా గడచి పోయాయి. కాని ఇన్నాళ్ళ నుండి ఆమె పుడుకురక్తం కట్టలుతెగి ఎప్పుడు ప్రవహిస్తుందా అని-ఆమెను ఎల్లప్పుడు వేధిస్తున్న క్లిష్ట సమస్య. డల్హౌసి మారిపోయి కానింగ్ ప్రభువు గవర్నర్ జనరల్ గా నియమితుడయ్యాడు అది 1857వ సంవత్సరము చరిత్రలో మహోన్నతమైన స్థానాన్ని అందుకున్న సిపాయిల తిరుగుబాటుకు నాంది ఈ సిపాయిల తిరుగుబాటు గురించి సమిష్టిగా ఇచట ప్రస్తావించడం సముచితం. హిందువుల పవిత్రమైన జంతువు గోవు మహమ్మదీయులకు బద్ధ వ్యతిరేకి అయినది - ముది. ఈ రెండింటి గ్రోవ్వును జాతి మతములతో నిమిత్తము లేకుండా మూటాలలో వేయునప్పుడు పోటితో కొరక వలెనని ఆంగ్లేయులు సిపాయిలపై విధించిన చండ శాసనం, ఇది తిరుగుబాటుకు ఒక ముఖ్య కారణం స్వదేశ రాజ్యాలను బలవంతముగా ఆంగ్ల రాజ్యముతో కలిసి వేయడం గుర్తించి - స్వదేశ రాజులు సంస్థానాధిపతులు ఆంగ్ల రాజ్యాన్ని ఎప్పుడు కూలతీద్దామా అని వేచియున్నారు. ఇది రెండవ కారణం. కారుచిచ్చుకు జ్వాలలుగొప్పతోడైనట్టు అయింది. మొట్ట మొదలుగా ఈ తిరుగుబాటుకు అగ్నిజ్వాల బరహంపూరులో అంటుకున్నాయి. తరువాత ఢిల్లీ కాన్పూర్, లక్నోల మీదుగా ఝాన్సీకూడా అందుకుంది. ఎన్నాళ్ళనుంచో కన్నులు తెరచి-స్వేత జాతిని హత మార్చుటకు సంసిద్ధముగా తయారయి ఉంది ఝాన్సీ రాణి లక్ష్మీబాయి సిపాయిలు సరాబులు కార్మికులు అందరూ ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించారు. ఆంగ్లేయుల తరపున కెప్టెన్ డన్‌లప్ నాయకత్వం కథన రంగమునకు కాలు దువ్వు ఉంది. భరత వీరులు వీరులగట్టిన రక్త ప్రవాహంతో ఆంగ్లేయులను హతమార్చి జయభేరిని మ్రోగించారు. ఈ బ్రహ్మాండమైన తిరుగుబాటుకు నాయకత్వం వహించి తిరిగి లక్ష్మీబాయిని సింహాసనాన్ని అలంకరించగలశక్తి ప్రసాదించిన గురుభక్తసింహుకు శ్రద్ధాంజలిని ప్రతి ఘటించాలి. 22వ సంవత్సరములో ఆమె తిరిగి సింహాసనాన్ని అలంకరించి పరిపాలనా పద్ధతిని యోగ్యంగా సమర్థవంతంగా నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కష్టాలను సామరస్యంగా ఎదుర్కొంటున్న వాళ్ళకే తిరిగి అవి వెన్నంటడం ప్రకృతి వైపరీత్యం భూగరవృక్షవేళ్ళతోసహా నాటుకపోయిన వృక్షజాలాన్ని పెకలించడం కష్టసాధ్యం అదేవిధంగా ఆంగ్లేయుల అధికార తృష్ణ అన్ని వైపులా ప్రసరించడం వల్ల-ఆ తెల్లజాతిని వీడంతో సహా నిర్మూలించడానికి ఒక గొడ్డలి పెట్టుగలదు. పైకి స్నేహభావంతో సంచరిస్తు లోలోపల విషపూరితమైన ఆగాధులను పాతాళంలోకి నాచేటట్లుగా ద్రవ్వించే శ్వేతజాతిని అణగ ద్రొక్కడానికి ఒక ఖడ్గం చాలదు. ఆంగ్లేయుల రాజ్యకాంక్ష ఇంకాతీరలేదు. మరల సర్ హ్యూరోజ్ తిరిగి రాయగడ్. కానుపూరు మొదలైన ప్రాంతాలను జయించుకుంటూ మార్చి 21 వ తేదీన 1859 వ సంవత్సమున తిరిగి ఝాన్సీ రాజ్యముపై పెద్ద సైన్యముతో దండెత్తినాడు. అన్ని రాజ్యాలను జయించుకుంటూ, ఒక చిన్న ఝాన్సీ రాజ్యముపై దండెత్తడం వీరులకు ధర్మంకాదు. ఒక విధంగా అది పిరికితనం మరొక విధంగా మన స్వదేశ రాజుల ఆనైక్యత చివరకు ఆంగ్లేయుల ఎర్రరక్త ప్రవాహానికి తట్టుకోలేక, బలాబలాలు ఆంగ్లేయుల వైపు మ్రొగ్గగలిగే పరిణామాన్ని ఆమె గుర్తించి ఆచట నుండి కొద్ది మంది సిపాయిలతో తురకు 12 మైళ్ళ దూరములో ఉన్న కాలపీ కోటలో చేరింది.

(సశేషము)

## ములుమూడి ఫిర్కాకు విద్యుచ్ఛక్తి సరఫరా సమస్య

ప్రజల ఉదాసీనతే ఆటంకమని మంత్రి సుబ్బారెడ్డి ప్రకటన

వెల్లూరు, ఏప్రిల్ 21

ములుమూడి ఫిర్కాలోని గ్రామాలకు లాభం చేకూరే పక్షంలో కనుపూరు కాలువను ఇప్పుడు ఉద్దేశించిన స్థలానికి రెండుమైళ్ళ పడమరగా మళ్ళించే విషయమై ప్రభుత్వం పరిశీలించగలదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏసి. సుబ్బారెడ్డి గత ఆదివారం నాడు దేవరపాళెంలో ములుమూడి ఫిర్కా-రైతు మహాసభకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో తెలియజేశారు

సభకు అధ్యక్షత వహించిన శాసన పభ్యుడు శ్రీ జి.పి. కొండయ్య ములుమూడి ఫిర్కా-రైతుల తక్షణ అవసరాలను వివరిస్తూ మంత్రికి మెమొరాండం సమర్పించారు.

కనుపూరు కాలువ నిర్మాణానికి అదిలో అరవై లక్షలు అంచనా వేశారనీ. కాని సవరించబడిన అంచనాల ప్రకారం దాదాపు కోటి రూపాయలు ఖర్చు కాగలదని తేలిందని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు.

ములుమూడి ఫిర్కాకు యింతవరకు విద్యుచ్ఛక్తి సౌకర్యం లేకపోవడానికి ప్రజల ఉదాసీన వైఖరే కారణమని అయన అన్నారు.

వెంకటాచలం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథ రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఆ తరువాత శ్రీ సుబ్బారెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సందర్శించారు. అక్కడ మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.

(స్వ. వి.)

## కారులో దొంగతనం

హైదరాబాదు ఏప్రిల్ 21

సంగారెడ్డిలో ఎండోమెంట్సు అసిస్టెంట్ కలక్టరు శ్రీ సయ్యదు మహమ్మద్ మొస్సాఖాద్రీ హైదరాబాదు కారులో మొన్న మంగళవారం ప్రయాణం చేస్తుండగా కారులో పెట్టిన తన పెద్దపెట్టె పోయిందని పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేయబడింది. ఆ పెట్టెలో ఖరీదయిన పిల్లల దుస్తులు వున్నాయనీ. యీ సంఘటన పటంచెరువు పంజగుట్టల మధ్య జరిగివుంటుందని తెలుస్తోంది.

## కోర్టు ఫీజుతగ్గించటం తగదు

భారత ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం

అసాముద్ నగర్, ఏప్రిల్ 21

ప్రస్తుతం అమలులోవున్న కోర్టు రుసుము రేట్లను తగ్గించాలనే సూచనను త్రోసి బుచ్చుతూ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి సి. హ్లాతమ అభిప్రాయాన్ని నిన్న యిక్కడ తెలియజేసారు.

అనవసరంగా అసందర్భంగా వచ్చే తగాయిదాలను వడబోత పోసేందుకు కోర్టు రుసుములు యిలాగేఉండాలని. పైగా. మన ప్రజలు ప్రతి ంచిన్న విషయానికి కజ్జాకు దిగడం జరుగు తోందని కూడా శ్రీ హ్లా అన్నారు.

పీడవారల ప్రాంతాల్లో వచ్చే తగాయిదాలను న్యాయచటరీత్యా వారలకు తగు సలహా. సహకారాలు యిచ్చేందుకుగా మ స్వల్ప ఖర్చుతో. సమర్థనీయమైన సలహా లాయర్ల కేంద్రాలు పెట్టడం అవసరమని కూడా శ్రీ హ్లా అన్నారు.

మహారాష్ట్రి లాయర్ల ప్రథమ. సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ హ్లా పై విధయాలను తెలియజేసారు

బొంబాయి మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. సి. బాగ్లా అధ్యక్షత వహించారు.


తెలుసున్న వారు మొట్ట మొదట కోరేది

డయర్ మీకిన్ బ్రేవెరీస్ లిమిటెడ్

వ్యవస్థాపన : 1855

సోలాన్ బ్రేవెరీ—లక్నో డిస్టిలరీ—కసౌలీ డిస్టిలరీ

మోహన్‌నగర్ బ్రేవెరీ—ఎల్లయిడ్ ఇండస్ట్రీస్ (యు. పి.)



నేడే చూడండి! నేడే చూడండి!!

అశేష ప్రజాదరణ పొందుచున్న అపూర్వచిత్రం

బి. ఎ ఎస్. ప్రొడక్షన్స్ వారి

ధీమ్మ

నిర్మాత, దర్శకుడు: బి. ఏ. సుబ్బారావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ఎస్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, రేలంగి, కాంతారావు, హరనాథ్, సి. ఎస్. ఆర్. జి. వరలక్ష్మి, సూర్యకాంతం.

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికిందరాబాద్ — మార్కండేయ వరంగల్

ఆటల సమయాలు : 2.30. 6.00. 9.30 — పూర్ణా రిలీజ్ —


## టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరింపబడిన భవననిర్మాణములకై "ఎ" క్లాసు పి.డబ్లు.డి కంట్రాక్టర్ల వద్ద నుండియు పేరొందిన భవన నిర్మాణ సంస్థలనుండి యు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింప బడుచున్నవి.

| వరుస నెంబరు | వివరములు | సంమారు కంట్రాక్టు విలువ | ధరావతు విలువ | కంట్రాక్టు ఫారము | చేయవలసిన పని పూర్తి కాల పరిమితి |
|---|---|---|---|---|---|
| | ఇబ్రాహింపట్నము తాలూకా హైదరాబాదు ఎ.పి.లో నున్న రంగాపూరులో. | | | | |
| 1. | డోంబిల్డింగ్ భవననిర్మాణం | రూ 95,000/- | రూ 2375/- | కె. 2-4 | నెలలు |
| 2 | టెనరేటరు హౌస్ మరియు వర్క్‌షాపు .... | 42,000/- | రూ 1050/- | .. | 3 నెలలు |
| 3. | ఆఫీసర్ వర్కు క్వార్టర్సు .. | 35 000/- | రూ 875/- | .. | 3 నెలలు |

1. టెండర్లు ది. 1-5-62 నేది మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకొనబడును
2 టెండర్లు ది. 1-5-62 నేది మధ్యాహ్నము 12-30 గంటలకు తెలుపబడును.
3, నిర్మాణ నియమావళితో కూడిన టెండరు ఫారములు, కార్యాలయ దినములలోను కార్యాలయ సమయములలోను. ది. 23-4-62 నుండి 28-4-62 వరకు రూ 10=14 రూ 6=12 లకు [వరుసగా] యూనివర్సిటీ ఇంజనీరు గారి కార్యాలయములో విక్రయింపబడును.
4 పై పనిని ఎం.డి ఎస్ఎస్. మరియు ఎటెండా స్పెసిఫికేషను ప్రకారము చేయవలయును
5. ధరావతు పైకము నగదుగా గాని. క్రాస్ చేంకిచెక్కుద్వారా గాని యూనివర్సిటీ ఇంజినీరు. యూనివర్సిటీ బిల్డింగ్ డివిజను ఉస్మానియా యూనివర్సిటీ గారి పేరును చెల్లింపవలయును-

యూనివర్సిటీ ఇంజినీర్
యూనివర్సిటీ బిల్డింగ్ డివిజన్
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాదు ఎ

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.





కమల్ హైదరాబాదు ★ రాజేశ్వర్ సికిందరాబాద్ ★ శ్రీనివాస్ వరంగల్